మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 18 బుధవారం సెప్టెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 02
Navabhoomi daily fallows..







# బై బై వినాయక!

- గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి
- ఎన్టీఆర్‌మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్ద నిమజ్జనం
- వైభవంగా సాగిన మహా గణపతి శోభాయాత్ర
- ఇసుకేస్తే రాలనంత భక్తజనం..కిక్కిరిసిన రోడ్లు
- నిమజ్జన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన సీఎం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన ప్రక్రియ ముగిసింది. వేలాది భక్తుల జయ జయ ధ్వానాల మధ్య.. ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్ద బడా గణేశుడిని నిమజ్జనం చేశారు.
అంతకుముందు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక ఈ ఉదయం ప్రారంభమైన మహా గణపతి శోభాయాత్ర వైభవంగా సాగింది. మధ్యాహ్నానికి హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకుంది. ఈ శోభాయాత్రలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో శోభాయాత్ర మార్గంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



హైదరాబాద్‌లో నిమజ్జనోత్సవం.. ట్యాంక్‌బండ్‌పై ఇసుకేస్తే రాలనంతగా..

# 2029లో జమిలి ఎన్నికలు





- 2024 మేనిఫెస్టోలో చెప్పినట్లు ఒక దేశం.. ఒకే ఎన్నిక అంశానికి కట్టుబడి ఉన్నాం
- దేశంలో ఒకేసారి ఎన్నికలతో చాలా ప్రయోజనాలున్నాయని పేర్కొన్న కమిటీ..
- 18 వేల పేజీలతో నివేదికను రూపొందించిన కోవింద్ కమిటీ..విపక్షాల వ్యతిరేకత

2

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**
ఒకే దేశం ఒకే ఎన్నికలపై కీలక కామెంట్స్ చేశారు కేంద్ర హోంమంత్రి అమిత్ షా. మూడోసారి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టి 100 రోజులు కావొస్తున్న సందర్భంగా మాట్లాడిన అమిత్ షా..ఈ ప్రభుత్వ హయాంలోనే ఒకే దేశం ఒకే ఎన్నికలు అమలు చేస్తామని స్పష్టం చేశారు.
2024 మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఒక దేశం.. ఒకే ఎన్నిక అంశానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు అమిత్ షా. ఇప్పటికే జమిలీ ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది.
దేశంలో ఒకేసారి ఎన్నికలతో చాలా ప్రయోజ నాలున్నాయని పేర్కొన్న కమిటీ.. నిర్దిష్ట సిఫార్సులు చేసింది. లోక్ సభ , అసెంబ్లీ ల ఎన్నికలు ఒకసారి, తర్వాత 100 రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలను మరోసారి నిర్వహిస్తే సముచితంగా ఉంటుందని కోవింద్ కమిటీ పేర్కొంది. 18 వేల పేజీలతో నివేదికను కోవింద్ కమిటీ రూపొందించింది.అయితే

# ఢిల్లీకి రాణి ఆతిశీ

- ఆతిశీని ఎంపిక చేసిన ఆప్ జాతీయ నాయకత్వం
- ఢిల్లీకి మూడో మహిళా సీఎంగా ఆతిశీ
- అత్యంత పిన్న వయసులోనే ఢిల్లీ సీఎంగా చేపట్టనున్న మహిళ
- ఎన్నికలు వస్తుండటంతో పారదర్శక పాలనకోసమే ఎంపిక

2

**ఢిల్లీ-నవభూమిబ్యూరో:** దేశ రాజధాని ఢిల్లీకి మూడో మహిళా ముఖ్యమంత్రిగా ఆతిశీ బాధ్యతలు చేపట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గతంలో షీలా దీక్షిత్ , భాజపా నుంచి సుష్మా స్వరాజ్ ముఖ్యమంత్రులుగా సేవలందించారు.
అంతేకాదు అత్యంత పిన్న వయసులోనే ఢిల్లీ ముఖ్యమంత్రిగా చేపట్టనున్న మహిళ కూడా ఆతిశీనే కావడం గమనార్హం.
ఢిల్లీకి 15 ఏళ్ల పాటు వరుసగా షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1998 నుంచి 2013 వరకు మూడు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి ఆప్ గద్దెనెక్కింది. జాతీయ రాజకీయాల్లోకి రాక ముందు 1998లో సుష్మా స్వరాజ్ కేవలం 52 రోజుల పాటు సేవలందించారు. షీలాదీక్షిత్ సీఎంగా బాధ్యతలు చేపట్టే నాటికి ఆమె వయసు 60 ఏళ్లు. సుష్మాస్వరాజ్ 46 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆతిశీ మాత్రం 43 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. అతి తక్కువ వయసులోనే ఈ




## సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా

**ఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేశారు. మంగళవారం సాయంత్రం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసిన ఆయన..తన రాజీనామా లేఖను అందజేశారు. ఆయనతో పాటు ఆప్ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన ఆతిశీ, మిగతా 2లో

# మధ్యంతర గుబులు

- జమిలి ఎన్నికల ప్రకటన చేసిన షా
- ఏపీ కూటమిలో మధ్యంతర కలవరం
- జమిలి ఎన్నికల జరగాలంటే ఇప్పుడున్న అసెంబ్లీల ఉసురు తీయాల్సిందే
- ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఏపీకి మళ్లీ ఎన్నికలంటే కష్టతరమే..

2



**అమరావతి-నవభూమిబ్యూరో:**
ఏపీలో అయిదేళ్ల పాటు నిండుగా అధికారంలో ఉంటామని తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం నెమ్మదిగా తన యాక్షన్ ప్లాన్ ని అమలు చేస్తోంది. ఏపీలో అయిదేళ్ళ తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఆ పార్టీతో జత కట్టి పవర్ షేర్ చేసుకున్న జనసేనలకు ఇపుడు బీజేపీ పేల్చిన మధ్యంతర బాంబు షాక్ ఇచ్చేదే అని అంటున్నారు. ఏపీలో అయిదేళ్ల పాటు నిండుగా అధికారంలో ఉంటామని తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం నెమ్మదిగా తన యాక్షన్ ప్లాన్ ని అమలు చేస్తోంది. టీడీపీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను కూడా వాయిదా వేసుకుంటోంది.
ఇంకా అయిదేళ్ల టైం ఉంటుంది అని ధీమా చేస్తోంది. అయితే కేంద్రంలో బీజేపీ పెద్దలు మాత్రం వడివడిగా మధ్యంతరం వైపుగా అడుగులు వేస్తున్నారు. కేంద్రంలోనూ బీజేపీలోనూ బలమైన నాయకుడిగా ఉన్న హోం మంత్రి అమిత్ షా మధ్యంతర ఎన్నికల మీద సంచలన ప్రకటన చేశాక అది ఖచ్చితంగా జరిగి తీరుతుంది అని అంటున్నారు. ఇక్కడ బీజేపీ పాయింట్ ఆఫ్ వ్యూలో ఆలోచిస్తే జమిలి ఎన్నికలతో మధ్యంతరం తీసుకుని రావాలని బీజేపీ చూస్తోంది అంటున్నారు. నిజానికి బీజేపీకి జమిలి ఎన్నికలు అన్న కల ఈనాటిది కాదు, ఇప్పటికి పదేళ్ళ క్రితం నాటిది. అలా 2019లోనూ జమిలి అన్న మాట వినిపించింది. ఆ తరువాత 2024లో మరోసారి అదే మాట అన్నారు. కానీ అది అమలుకు నోచుకోలేదు. ఇపుడు మాత్రం

# నేడు తొలివిడత పోలింగ్

- తొలి విడత 24 సీట్లలో ఓటింగ్
- 3 విడతలుగా జమ్మూకశ్మీర్ ఎన్నికలు
- కాంగ్రెస్,నేషనల్ కాన్ఫరెన్స్ కలిసి పోటీ
- ఒంటరిగా పోటీ చేస్తున్న బీజేపీ
- దేశవ్యాప్తంగా అందరి దృష్టి కశ్మీర్‌పైనే..



**ఢిల్లీ-నవభూమిబ్యూరో:** జమ్మూ కాశ్మీర్ గత పదేళ్లలో తొలిసారి అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమైంది. రేపు (బుధవారం) 24 సీట్లలో తొలి విడత పోలింగ్ జరగబోతోంది. ఇందులో 16 నియోజకవర్గాలు కాశ్మీర్ పరిధిలోనూ, మరో 8 సీట్లు జమ్మూ పరిధిలోనూ ఉన్నాయి.
మూడు విడతలుగా జరుగుతున్న ఈ ఎన్నికల్లో రేపు తొలి విడత జరగబోతోంది. ఈ నెల 25న రెండో విడత, అక్టోబర్ 1న మూడో విడత పోలింగ్ జరుగుతాయి.
తొలి విడత పోలింగ్ లో నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ , అవామీ ఇత్తెహాద్ పార్టీ పోటీలో ఉన్నాయి. వీటిలో కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ ఇండియా కూటమిలో భాగంగా కలిసి పోటీ చేస్తున్నాయి. ఈ ఎన్నికలకు చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. గత పదేళ్లలో ఇక్కడ జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే. అలాగే నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఇక్కడ జరుగుతున్న తొలి ఎన్నికలు కూడా ఇవే. అలాగే ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కూడా ఇవే. దీంతో ఈ ఎన్నికలపై దేశవ్యాప్తంగా అందరి దృష్టి నెలకొంది.
జమ్మూకశ్మీర్ లో 2014, 2019, 2024లో లోక్ సభ ఎన్నికలు జరిగాయి. ఇందులో జమ్మూకశ్మీర్ పరిధిలోకి వచ్చే ఐదు ఎంపీ సీట్లలో సగటున గత 35 ఏళ్లలో అత్యధికంగా 58.46 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా కోల్పోయాక జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో ఇక్కడి ప్రజలు తిరిగా రాష్ట్ర హోదాకు అనుకూలంగా ఓటేయబోతున్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కేంద్రం ఆధీనంలో ఉన్న ఈ ప్రాంతంలో రాజకీయంగా సుస్థిరత నెలకొనాలంటే ఇక్కడి ప్రజలు ఇచ్చే తీర్పు కీలకంగా మారింది. దీంతో ఈసారి ఓటింగ్ శాతంపైనా ఆసక్తి నెలకొంది

# నిలదీసినందుకు వేధింపులు

- కనబడకుండా చేస్తామని బెదిరించారు
- ఇష్టానుసారంగా ఉద్యోగుల పీఎఫ్ డ్రా చేస్తోందని
- గత సర్కార్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశా..
- ఏపీజీఈఏ అధ్యక్షుడు సూర్యనారాయణ



**రాజమహేంద్రవరం-నవభూమిప్రతినిధి:**నగర పాలక సంస్థ, వైకాపా హయాంలో ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంబించిన తప్పులను ఎత్తి చూపినందుకు తనను, తన కుటుంబాన్ని వేధించారని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ వాపోయారు.
సోమవారం రాజమహేంద్రవరంలో ఆయన మాట్లాడారు. "ఉద్యోగుల పీఎఫ్ సొమ్మును గత ప్రభుత్వం ఇష్టానుసారం డ్రా చేసేస్తోందని గవర్నర్‌కు ఫిర్యాదు చేశాను. దాంతో నన్ను లక్ష్యంగా చేసుకుని దొంగ కేసులు బనాయించారు. సుప్రీంకోర్టు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయించేందుకు నేరుగా అప్పటి సీఎం రంగంలోకి దిగి సీఎస్, డీజీపీలతో కలిసి కోర్టులో వాదించే విధంగా రూ.25 లక్షలు ఖర్చు చేశారు.
అది ప్రభుత్వ సొమ్ము కాబట్టి తక్షణం రికవరీ చేసేవిధంగా విచారణ చేయాలి. బెయిల్ ఇచ్చిన తర్వాత పటమట పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అధికారి విశాల్‌గున్ని నన్ను పిలిపించి పీఎస్ఆర్ ఆంజనేయులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడించారు. నేను చంద్రబాబు వద్దకు వెళితే నన్ను కనబడనీయకుండా చేస్తానని బెదిరించారు. సినీ నటి కేసులో ఐపీఎస్ అధికారులను సస్పెండ్ చేయడాన్ని మా సంఘం సమర్థిస్తుంది" అని సూర్యనారాయణ పేర్కొన్నారు.

## వైకాపా నాయకుడి క్వారీ సీజ్

**రూ.12.89 కోట్ల జరిమానా**

**కదిరి-నవభూమి:** లీజుకు తీసుకున్న భూమితో పాటు ప్రభుత్వ స్థలంలో నాయకుడొకరు తవ్వకాలు చేపట్టారు.ఆయన క్వారీతో పాటు క్రషర్‌ను అధికారులు సీజ్ చేసి, భారీ మొత్తంలో జరిమానా విధించారు. శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కుటాగుళ్ల రెవెన్యూ గ్రామంలోని 3.843 హెక్టార్ల భూమిని వైకాపా నాయకుడు రమేశ్‌రెడ్డి, ఆయన కుమారుడు సాయిప్రణీత్‌రెడ్డి... శివసాయి కన్‌స్ట్రక్షన్ పేరిట లీజుకు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ విస్తీర్ణంలో క్వారీ కోసం తవ్వకాలు చేపట్టినట్లు ఫిర్యాదులు అందడంతో ఆది, సోమవారాల్లో మైనింగ్ ఏడీ రామమోహన్‌రావు, సిబ్బంది తనిఖీలు చేశారు. ప్రభుత్వ భూమిలో తవ్వకాలు చేపట్టినట్లు గుర్తించి క్వారీతో పాటు క్రషర్‌ను సీజ్ చేశారు. రూ.12.89 కోట్ల జరిమానా విధించారు.

## గణేశుడి లడ్డూ @రూ.1.87 కోట్లు

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** నగర పరిధిలోని బండ్లగూడ జాగీర్‌లో గణేశ్ లడ్డూ రికార్డు స్థాయి ధర పలికింది. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్‌లో జరిగిన వేలంపాటలో రూ.1.87కోట్లకు దక్కించుకున్నారు. విల్లాలోని కమ్యూనిటీ మొత్తం కలిపి దీన్ని కైవసం చేసుకున్నారు. గతంలోనూ ఇక్కడి లడ్డూ భారీ ధర పలికింది. విల్లాలోని కమ్యూనిటీ మొత్తం కలిసి రూ.1.26కోట్లకు సొంతం చేసుకుంది.



బండ్లగూడా జాగీర్ లడ్డు



బాలాపూర్ గణేశ్ లడ్డు

**బాలాపూర్ గణేశ్ లడ్డూఏరూ.30 లక్షలు**
బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది.
స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణేశుడి శోభాయాత్ర ప్రారంభం కానుంది.
ప్రధాని మోదీకి అంకితం..లడ్డూను దక్కించుకున్న మిగతా 2లో

## కొంపలేం మునిగిపోవు.. 'బుల్డోజర్ న్యాయం' ఆపండి

- బుల్డోజర్ న్యాయంపై సుప్రీం అసహనం

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** ఇప్పటికిప్పుడు 'బుల్డోజర్ న్యాయం' చేయడంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో వివిధ రాష్ట్రాలు విచారణలో ఉన్న నేరగాళ్ల ఇళ్లు, ప్రైవేటు ఆస్తులపైకి బుల్డోజర్లను నడిపించే విషయంలో బాధితులకు ఉపశమనం ఇవ్వడం, దేశస్థాయిలో మార్గదర్శకాల తయారీపై నేడు న్యాయస్థానం విచారణ చేపట్టింది.జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని బెంచ్ వాదనలు వినింది. అనధికారికంగా జరిపే ఇటువంటి బుల్డోజర్ చర్యలను అక్టోబర్ 1వ తేదీ వరకు నిలిపివేయాలని పేర్కొంది. మరోవైపు వీటిని ఆపితే ఆక్రమణల తొలగింపు - మిగతా 2లో

## అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానం

- సీఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం భేటీ



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఏపీలో నూతన మద్యం విధానంపై చర్చించేందుకు సీఎం చంద్రబాబుతో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ విధానంపై మంత్రులు తమ అభిప్రాయాన్ని సీఎంకు వివరించారు.
వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను ఉన్నతాధికారులు తెలిపారు. ఆరు రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారాన్ని అందజేశారు. పలు మార్పులు చేర్పులతో పాటు తదుపరి కార్యాచరణపై సీఎం పలు సూచనలు చేసినట్లు సమాచారం.
అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారంలోపు దీనిపై ప్రకటన వచ్చే అవకాశముంది. క్యాబినెట్ సమావేశంలో దీనిపై చర్చించిన అనంతరం నూతన మద్యం విధానాన్ని ఖరారు చేయనున్నారు.

## నాపై అక్రమ కేసు పెట్టారు

- వివేకా కుమార్తె సునీత ఫిర్యాదు..
- సానుకూలంగా స్పందించిన సీఎం



**అమరావతి-నవభూమిబ్యూరో:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీత దంపతులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు.. అప్పటి సీబీఐ ఎస్పీ రాంసింగ్‌తో పాటు తమపై అక్రమ కేసు పెట్టారని సీఎం దృష్టికి తెచ్చారు.కృష్ణారెడ్డి ఫిర్యాదులో నిజానిజాలపై విచారణ చేయించాలని కోరారు. రాంసింగ్‌పై కేసు వంటి అంశాలపై విచారణ చేయించాలని విజ్ఞప్తి చేశారు. సీఐడీ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు తేవాలని కోరారు. సునీత విజ్ఞప్తిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. తనకు అన్ని విషయాలు తెలుసని.. విచారణ చేయిస్తానని హామీ ఇచ్చారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
బుధవారం
18। సెప్టెంబర్। 2024

## ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ప్రయాణికుల పాట్లు..

**హైదరాబాద్-నవభూమి:** భాగ్యనగరంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం కనుల పండువగా సాగుతోంది. వేలాది విగ్రహాలు వడి వడిగా గంగమ్మ ఒడికి చేరేందుకు వస్తున్నాయి. నగరం నలుమూలల నుంచి వినాయక విగ్రహాని హుస్సేన్ సాగర్ తీరానికి చేరుతుండటంతో ఆయా రూట్లలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులను, మెట్రో ట్రెన్‌ను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా ఖైరతాబాద్ పరిసరాల్లో జనం తాకిడీ అధికంగా ఉంది. హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలు తిరుగుప్రయాణంలో మెట్రో ట్రెన్‌ను ఆశ్రయిస్తున్నారు. అయితే, దీంతో ఖైరతాబాద్ మెట్రో స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంది.ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో మెట్రో అధికారులు ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ గేట్లు మూసివేశారు. మొత్తంగా తెరిచి ఉంచకుండా.. 10 నిమిషాలకు ఒకసారి ఎంట్రీ వద్ద గేట్లు తెరిచి ప్రయాణికులను లోపలికి పంపిస్తున్నారు. ఈ విధానంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు బస్ సర్వీసులు కూడా ఫుల్ అవుతున్నాయి. బస్సులన్నీ ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి.ఖైరతాబాద్ పరిసరాల్లో ఇసుకేస్తే రాలనంత జనం ఉన్నారు. మహాగణపతి నిమజ్జనం సహా, గణనాథుల నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు ట్యాంక్ పరిసరాలకు భక్తులు భారీగా చేరుకున్నారు. దీంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, సచివాలయం, ఐమాక్స్ రూట్, తెలుగుతల్లి ఫ్లైఓవర్ పరిసరాలు జనాలతో కిక్కిరిసిపోయాయి. మరోవైపు.. ప్రజల రద్దీ దృష్ట్యా పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు.



## బాలాపూర్‌ను మించిన బండ్లగూడ



**హైదరాబాద్-నవభూమి:** వినాయక ఉత్సవాల్లో ముఖ్య ఘట్టం లడ్డూల వేలం. నిమజ్జనం చేసే రోజు ఉదయం లడ్డూలను వేలం వేస్తారు. లడ్డూ దక్కించుకుంటే మంచి జరుగుతుందని చాలా మంది విశ్వసిస్తారు. అందుకోసం ఎంతైనా వేలం వేసేందుకు వెనకాడారు. గణేశ్ లడ్డూ వేలం పాట అంటే ముందుగా గుర్తొచ్చేది బాలాపూర్ లడ్డూ. బాలాపూర్ లడ్డూ కన్నా ఇతర చోట్ల లడ్డూలు మంచి ధర పలికాయి.

రూ.కోటి పలికిన లడ్డూ

బండ్లగూడలో ఓ లడ్డూ రూ.కోటి పైగా పలికింది. బండ్లగూడ జాగీర్‌లో కీర్తి రిచ్ మండ్ విల్లాస్‌లో వేలం జరిగింది. విల్లాలో ఉన్న కమ్యూనిటీ లడ్డూను దక్కించుకుంది. అందరూ కలిసి రూ.1.87 కోట్లకు వేలం వేశారు. గతంలో రూ.1.26 కోట్లకు లడ్డూను సొంతం చేసుకున్నారు. వచ్చిన డబ్బులను పేదల కోసం ఉపయోగిస్తామని ప్రకటించారు.

రూ.30 లక్షలు

బాలాపూర్ లడ్డూ రూ.30 లక్షల వెయ్యి రూపాయలు పలకింది. కొలను కుటుంబం లడ్డూను దక్కించుకుంది. కొలను శంకర్ రెడ్డి వేలం వేసి, ఆ వెంటనే కమిటీకి నగదును అందజేశారు. గత ఏడాది లడ్డూను రూ.27 లక్షలకు దాసరి దయానంద్ రెడ్డి దక్కించుకున్నారు. బాలాపూర్ లడ్డూ వేలం 1994లో రూ.450తో ప్రారంభమై.. ఇప్పుడు రూ.30 లక్షలకు చేరుకుంది. మాదాపూర్‌లో మై హోమ్ భుజాలో గణేశ్ లడ్డూ రికార్డు ధర పలికింది. ఖమ్మం జిల్లా కొండపల్లికి చెందిన గణేశ్ రూ.29 లక్షలకు లడ్డూను సొంతం చేసుకున్నారు. గత ఏడాది ఇక్కడ లడ్డూ రూ.25.50 లక్షలు పలికింది.

– విజయవాడ రూరల్ నున్న పంచాయతీ పరిధిలో లడ్డూ భారీ వేలం పలికింది. శ్రీసాయి బాలాజీ ఎన్ క్లేవ్ అపార్ట్ మెంట్‌లో లడ్డూ రూ.26 లక్షలు పలికింది. ప్రైవేట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లు సింగంరెడ్డి ప్రదీప్ రెడ్డి, నక్కా రామ్ లడ్డూను రూ.26 లక్షలకు సొంతం చేసుకున్నారు.

– ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరులో లడ్డూ భారీ ధర పలికింది. దివ్య గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలం పాట వేసింది. దెందుకూరుకు చెందిన టీ ఉపేంద్ర రూ.2.90 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.

## చరిత్రలో 1948, సెప్టెంబర్ 17 గురించి డిప్యూటీ సీఎం ఏం చెప్పారంటే...



**ఖమ్మం-నవభూమి:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నాడు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉందని తెలిపారు. 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ, నాటి హైదరాబాద్ సంస్థానం రాజుల పాలన నుంచి భారతదేశంలో అంతర్భాగంగా మారి ప్రజాస్వామ్య ప్రజాపాలన దశలోకి పరివర్తన చెందిందని తెలిపారు.

తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు.

**48 గంటల్లోనే రెండు గ్యారెంటీలు..** చివరి వరుసలోని పేదలకు కూడా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి దరఖాస్తులను స్వీకరించి అర్హులైన లబ్ధిదారులకు పథకాల ఫలాలు అందించడం జరుగుతోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గ్యారెంటీ పథకాలను అందించే దిశగా జిల్లాలోని ఎంపీడీఓ కార్యాలయాలు, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం చెప్పారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే అమలు చేసి చరిత్ర సృష్టించిందన్నారు. ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని.. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకూ రాష్ట్రంలో 87.12 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారన్నారు. ఉచిత ఆర్టీసీ పథకం ద్వారా మహిళలకు 2958 కోట్ల రూపాయలు ఆదా చేయగలిగామన్నారు. ఈ పథకం ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళలకు దాదాపు 1,79,97,210 పైగా జీరో టికెట్లను జారీ చేశామని.. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు దాదాపు 8432.83 లక్షల రూపాయలను ఆదా చేశారని చెప్పారు.

**రూ.500 కే వంటగ్యాస్ సిలెండర్**

రూ. 500 కే వంటగ్యాస్ సిలెండర్ పంపిణీ ఆడబిడ్డల కన్నీళ్లు తుడవాలన్న లక్ష్యంతో ప్రారంభించిందే మహాలక్ష్మి పథకంలోని మరో పథకం 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలన్న ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఫిబ్రవరి 27న ప్రారంభించామన్నారు. 40 లక్షల మంది లబ్ధిదారులతో మొదలైన ఈ పథకం ప్రస్తుతం రాష్ట్రంలో 42.90 లక్షల మంది లబ్ధి పొందుతున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 3 లక్షల 94 వేల 753 మంది వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడిపై సరఫరా చేసి సంబంధిత లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో 1119.71 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామన్నారు.

**ప్రతీ ఇంటికి ఉచిత వెలుగులు..**

గృహజ్యోతితో పేదల ఇంట వెలుగులు అల్పాదాయ వర్గాలవారికి విద్యుత్ బిల్లుల భారం తగ్గించి, వారి గృహాలలో చీకట్లను పారద్రోలి, విద్యుత్ కాంతులను నింపేందుకు గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నామన్నారు. ఈ పథకాన్ని 2024 మార్చిలో ప్రారంభించామని చెప్పారు. రాష్ట్రంలో 48 లక్షల 62 వేల 682 మంది గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. 2024 మార్చి 1 నుంచి ఇప్పటి వరకు ఖమ్మం జిల్లాలో 2,57,995 వినియోగదారులకు నెలకు రూ. 9.48 కోట్ల సబ్సిడి చొప్పున ఆగస్టు 2024 వరకు రూ. 49.97 కోట్లు సబ్సిడీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ వచ్చినప్పటికీ ఎటువంటి కోతలు లేకుండా అన్ని రంగాల వారికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రేవంత్ వర్సెస్ కేటీఆర్.. తెలంగాణలో స్టేటస్ పాలిటిక్స్



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగానే సచివాలయం ముందు రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దానిని నిన్న ఘనంగా ఆవిష్కరించారు కూడా. ఈ విగ్రహం ఏర్పాటుతో రాష్ట్ర రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ముఖ్యంగా రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వరకూ దారితీసింది. రాజీవ్ గాంధీ విగ్రహంతో బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రిపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారు. అయితే.. వారిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంకా ముందు వరుసలో ఉన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటును ఆయన ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రికి సవాళ్లు విసురుతూ వచ్చారు. విగ్రహం ఏర్పాటు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య చాలా సందర్భాల్లోనూ మాటలయుద్ధం కొనసాగింది. సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే ఊరుకునేది లేదని, దానిని తాము అధికారంలోకి వచ్చాక తొలగిస్తామని కేటీఆర్ సవాల్ చేశారు రాజీవ్ విగ్రహం ప్లేసులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేశారు. దానికి రేవంత్ రెడ్డి బదులిస్తే.. టచ్ చేసి చూడండి అంటూ ఘాటు రిప్లై ఇచ్చారు. తెలంగాణ తల్లి విగ్రహం మీరు అధికారంలో ఉన్న పదేళ్లలో ఎందుకు గుర్తుకు రాలేదంటూ ప్రశ్నించారు. ఎట్టకేలకు నిన్న విగ్రహాన్ని ప్రారంభించడంతో ఆ వివాదం మరింత రాజుకుంది. విగ్రహం ఏర్పాటైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సచివాలయం త్రిమూర్తుల సంగమం అంటూ ప్రస్తావించారు. అంబేద్కర్ సచివాలయం ముందు పవిత్ర త్రిమూర్తులు, అమరజ్యోతి నడుమ తెలంగాణ తల్లి విగ్రహం నిలువెత్తు నిదర్శనమని చెప్పుకొచ్చారు. కానీ.. రేవంత్ రెడ్డి మాత్రం సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి తెలంగాణ మొత్తాన్ని కించపరిచారని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని విమర్శించారు. బీఆర్ఎస్ తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తుందని.. తాము అధికారం చేపట్టాక ఆ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌కు లేదంటే జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి పంపిస్తామని చెప్పారు. దీనికి రేవంత్ రెడ్డి సైతం కౌంటర్ ఇచ్చారు. భారతదేశంలో ఐటీ విప్లవం రాజీవ్ గాంధీ వల్లనే ప్రారంభమైందని, రాజీవ్ గాంధీ వల్లనే కేటీఆర్ ఐటీ మంత్రి అయిండని పేర్కొన్నారు. ఇప్పుడు ఆయన వల్లనే ట్విట్టర్ వాడుతున్నాడని.. అదే లేకుంటే గుంటూరు లేదా సిద్దిపేట రోడ్ల మీద ఇడ్లీ, వడలు అమ్ముతూ ఉండేవాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. మొత్తంగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు మరోసారి రేవంత్, కేటీఆర్ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లకు దారితీసిందనే చెప్పాలి. ఒకరిపై మరొకరు పైచేయి సాధించేందుకు స్టేటస్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారనే టాక్ నడుస్తోంది.


## వినాయక నిమజ్జనంలో సీఎం రేవంత్ మనవడి డ్యాన్స్



**హైదరాబాద్-నవభూమి:** దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనానికి హైదరాబాద్ నగరం సిద్ధమైంది. ఇందులో భాగంగా.. మంగళవారం వేలాది విగ్రహాలు గంగమ్మ చెంతకు చేరుకుంటున్నాయి. ఈ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సుమారు 25వేల మంది పోలీసులతో భద్రత చర్యలు తీసుకుంటున్నారు. ఈ సమయంలో... హుస్సేన్ సాగర్ వద్దకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిటీ సీపీ సీవీ ఆనంద్ ఏర్పాట్ల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా... ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన ఏర్పాట్ల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలోనే క్రేన్ డ్రైవర్లు, ఇతర సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. మరోపక్క ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జనం మరికాసేపట్లో జరగనుంది. ఇప్పటికే ఎన్టీఆర్ మార్గ్ లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు మహా గణపతి చేరుకున్నాడు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. "జై బోలో గణేశ్ మహరాజ్ కీ జై" నినాదాలతో ట్యాంక్ బండ్ పరిసరాలు మారుమోగుతున్నాయి. ఆ సంగతి అలా ఉంటే... గణేస్ నిమజ్జన ఊరేగింపులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనవడు రేయాన్స్ రెడ్డి డ్యాన్స్ చేశాడు. తీన్మార్ డప్పుల మోత మోగుతుండగా.. అక్కడున్నవారంతా చప్పట్లు కొడుతూ ప్రోత్సహిస్తుండగా.. రేయాన్స్ డ్యాన్స్‌తో అదరగొట్టేశాడు. ఈ సందర్భంగా మనవడి డ్యాన్స్ చూసి రేవంత్ మురిసిపోయారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. కాగా... ప్రతీ పండగనూ సీఎం రేవంత్ రెడ్డి తన మనవడు రేయాన్స్ రెడ్డితో జరుపుకుంటున్న ఫోటోలు నెట్టింట సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇటీవల మనవడి హోలీ పండుగ సంబరాలకు సంబంధించిన ఫోటోలూ నెట్టింట వైరల్ గా మారాయి. ఈ సమయంలో తాజాగా వినాయక నిమజ్జనం సందర్భంగా డ్యాన్స్ చేస్తున్న వీడియో ఇప్పుడు సందడి చేస్తుంది.

## ప్రతి ఇంటికి రూ.25 వేలు ఆర్థికసాయం

- ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- చిరువ్యాపారులకు రూ.10 వేలు
- నష్టపోయిన ఎంఎస్‌ఎంఈలకు ఆర్థికసాయం
- పంటలకు వరద సాయం ప్రకటించిన సీఎం



**హైదరాబాద్-నవభూమి:** ఏపీ సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వరదసాయం వివరాలు ప్రకటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి రూ.25 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామని తెలిపారు. మొదటి అంతస్తులో ఉండేవారికి రూ.10 వేలు ఇస్తామని వెల్లడించారు. ఇళ్లలో నీళ్లు వచ్చిన బాధితులకు రూ.10 వేలు ఇస్తామని వివరించారు.

చిరువ్యాపారులకు రూ.25 వేలు ఇస్తామని, నష్టపోయిన ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు)లకు ఆర్థికసాయం అందిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. రూ.40 లక్షల నుంచి రూ.1.5 కోట్ల టర్నోవర్ ఉన్న ఎంఎస్ఎంఈలకు రూ.1 లక్ష సాయం అందిస్తామని చెప్పారు. రూ.1.5 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న ఎంఎస్ఎంఈలకు రూ.1.5 లక్షలు అందిస్తామని చెప్పారు.

బైకుల బీమా, మరమ్మతులకు సంబంధించి 9 వేలకు పైగా క్లెయిమ్ లు ఉన్నాయని... బైకుల యజమానులు రూ.71 కోట్ల మేర క్లెయిమ్ లు దాఖలు చేశారని చంద్రబాబు వివరించారు. రూ.6 కోట్లు చెల్లించగా, ఇంకా 6 వేల క్లెయిమ్ లు పెండింగ్ లో ఉన్నాయని వెల్లడించారు.

త్రిచక్రవాహనదారులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నామని, ద్విచక్రవాహనాలకు రూ.3 వేలు ఇస్తున్నామని చెప్పారు. ఎడ్లబండ్లు కోల్పోయిన వారికి కొత్త బండ్లు అందజేస్తామని వెల్లడించారు.

ఇక, చేనేత కార్మికులకు రూ.15 వేలు, మగ్గం కోల్పోయిన చేనేత కార్మికులకు రూ.25 వేలు, ఫిషింగ్ బోట్ల నెట్ దెబ్బతిని పాక్షికంగా ధ్వంసమైతే రూ.9 వేలు, ఫిషింగ్ బోట్ల నెట్ దెబ్బతిని పూర్తిగా ధ్వంసమైతే రూ.20 వేలు, మోటార్ ఫిషింగ్ బోట్ల నెట్ దెబ్బతిని పూర్తిగా ధ్వంసమైతే రూ.25 వేలు, ఒక హెక్టారులో ఫిషింగ్ ఫామ్ డీసిల్టేషన్, రెస్టిరేషన్ కు రూ.15 వేలు ఇస్తున్నామని చెప్పారు.

పశువులకు రూ.50 వేలు, ఎద్దులకు రూ.40 వేలు, దూడలకు రూ.25 వేలు, గొర్రెలకు రూ.7,500, కోళ్లకు రూ.100, షెడ్డు ధ్వంసమైతే రూ.5 వేలు, ఒక హెక్టార్ వరికి రూ.25 వేలు, ఎకరాలకు రూ.10 వేలు, హెక్టార్ పత్తికి రూ.25 వేలు, వేరుశనగకు రూ.25 వేలు, హెక్టార్ చెరకు పంటకు రూ.25 వేలు, హెక్టార్ పొగాకుకు రూ.15 వేలు, హెక్టార్ మొక్కజొన్నకు రూ.15 వేలు, హెక్టార్ రాగులు పంటకు రూ.15 వేలు ఇవ్వనున్నట్టు వెల్లడించారు.

హెక్టార్ సోయాబీన్, పొద్దుతిరుగుడు పంటలకు రూ.15 వేలు... కొర్రలు, సామలు, జనపనార పంటలకు రూ.15 వేలు... పసుపు, అరటికి రూ.35 వేలు, కూరగాయలకు రూ.25 వేలు, మిరపకు రూ.35 వేలు, బొప్పాయికి రూ.25 వేలు, టమాటాకు రూ.25 వేలు, జామకు రూ.35 వేలు, పూలకు రూ.25 వేలు, ఉల్లిపాయ రూ.25 వేలు, నిమ్మ తోటలకు రూ.35 వేలు, మామిడికి రూ.35 వేలు, కాఫీకి రూ.35 వేలు, పుచ్చరైతులకు రూ.25 వేలు, నర్సరీకి రూ.25 వేలు, దానిమ్మకు రూ.35 వేలు, సపోటాకు రూ.35 వేలు, డ్రాగన్ ఫ్రూట్ కు రూ.35 వేలు, పామాయిల్ చెట్టుకు రూ.1500, సెరీకల్చర్ కు రూ.25 వేలు, కొబ్బరి చెట్టుకు రూ.1500 ఇస్తామని సీఎం చంద్రబాబు వివరించారు.

ఇక, 175 సచివాలయాల పరిధిలో గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేవారికి రూ.50 వేలు... మొదటి అంతస్తు, ఆపైన ఉండేవారికి రూ.25 వేలు సాయం ఇస్తామని చెప్పారు.

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని

### విజిలెన్స్ కమిషనర్‌గా ఎంజీ గోపాల్



**హైదరాబాద్-నవభూమి:** రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదినిని నియమిస్తూ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు గవర్నర్ జిష్టుదేవ్‌వర్మ ఆమోదం తెలిపారు. ఆమెను కమిషనర్‌గా నియమిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడేళ్ల పాటు ఆమె ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రాణి కుముదిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నుంచి లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ (ఎల్ఈటీఎఫ్) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వరకు పలు హోదాల్లో పనిచేశారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆమె కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ బాధ్యతలు నిర్వర్తించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా ఉన్న పార్థసారథి పదవీ కాలం ఈ నెల 8న ముగిసింది.

## గణేశుడి లడ్డూ రూ.1.87 కోట్లు



**(1వపేజీ తరువాయి)** అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. "బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నా" అని పేర్కొన్నారు.

1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## 2029లో జమిలి ఎన్నికలు

**(1వపేజీ తరువాయి)** ప్రతిపక్షాలు ఈ ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. అగ్నివీర్ పథకంపై ఆయన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ ఏ భాషలోనైనా అబద్ధాలు చెప్పగలరని వ్యంగ్యోక్తి విసిరారు. జమ్మూకశ్మీర్‌లో ఒకవేళ కాంగ్రెస్ కూటమి విజయం సాధిస్తే రాహుల్ గాంధీ, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లాలు ఉగ్రవాదులందరినీ విడుదల చేస్తారని, పాకిస్థాన్‌తో చర్చలు జరపడమే వారి లక్ష్యమని ఆరోపణలు చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా లోహారులో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో కేంద్ర మంత్రి అమిత్ షా ఈమేరకు ప్రసంగించారు.

**నాకూ సీఎం కావాలని ఉంది: అజిత్ పవార్ కీలక వ్యాఖ్యలు**

జమ్మూకశ్మీర్‌లో 'ఆర్టికల్ 370'ని రద్దు చేసిన విషయం మంచిదా? కాదా? అనేది రాహుల్ గాంధీ స్పష్టం చేయాలని అమిత్ షా డిమాండ్ చేశారు. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకాన్ని అమలు చేసిన ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నేత, మాజీ సీఎం భూపీందర్ సింగ్ హుడ్డా తదితరులు అగ్నివీర్ పథకంపై అబద్ధాలు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. చేతిలో ఒక ఉద్యోగం లేకుండా అగ్నివీరుడు తిరిగి రాడని.. దీనికి భాజపాదే పూర్తి బాధ్యత అని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. హరియాణాలోని 90 అసెంబ్లీ స్థానాలకు అక్టోబరు 5న పోలింగ్, 8న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

## మధ్యంతర గుబులు

**(1వపేజీ తరువాయి)** కచ్చితంగా జరిపేట్లుగానే ఉంది. బీజేపీకి మూడవసారి అధికారం దక్కింది. ఆ పార్టీ అజెండాలో ఉన్న ఒక్కో అంశం నెమ్మదిగా అమలు చేసుకుంటూ వస్తున్న బీజేపీ ఒకే దేశం ఒకే ఎన్నికలు అన్న దాన్ని కూడా కన్ ఫర్మ్ గా చేసి తీరుతుంది అని అంటున్నారు. దానికి కారణాలు అనేకం అని చెబుతున్నారు.

## బై బై వినాయక!

**(1వపేజీ తరువాయి)** భాగ్యనగరంలో గణేశ్ నిమజ్జనం కన్నుల పండువగా సాగుతోంది. వేలాది విగ్రహాలు గంగమ్మ ఒడికి చేరుతున్నాయి. నిమజ్జనం సందర్భంగా ట్యాంక్‌బండ్ పరిసరాలు సందడిగా మారాయి. ఇసుకేస్తే రాలనంతగా భక్తులు తరలిరావడంతో కోలాహలం నెలకొంది. హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనాన్ని కనులారా వీక్షించేందుకు భారీగా తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి ఫ్లైఓవర్, సచివాలయం, ఐమాక్స్ మార్గాలు కిక్కిరిపోయాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుస్సేన్ సాగర్ పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**సాగర్ వద్దకు సీఎం.. నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకున్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నగర సీపీ సీవీ ఆనంద్ ఏర్పాట్ల గురించి సీఎంకు వివరించారు. ఖైరతాబాద్ మహా గణపతి నిమజ్జన ఏర్పాట్ల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. క్రేన్ డ్రైవర్స్, ఇతర సిబ్బంది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. ట్యాంక్‌బండ్‌పై ఓ జీహెచ్ఎంసీ కార్మికురాలిని సీఎం పలకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంట పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఢిల్లీకి రాణి ఆతిశీ

**(1వపేజీ తరువాయి)** పగ్గాలు అందుకోనున్నారు.

**ఢిల్లీ సీఎం పీఠంపై ఆతిశీనే ఎందుకు..?**

ప్రస్తుతం దేశంలో పశ్చిమ బెంగాల్ మినహా ఏ రాష్ట్రంలోనూ మహిళా సీఎంలు లేరు. దీంతో మమతా బెనర్జీ తర్వాత రెండో మహిళా సీఎంగా ఆతిశీ వ్యవహరించనున్నారు. గతంలో మెహబూబా ముఫ్తీ (జమ్మూకశ్మీర్), మాయావతి (యూపీ), రబ్రీ దేవి (బిహార్), జయలలిత (తమిళనాడు)..తదితరులు ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించారు. ఇతర మంత్రులు సైతం ఉన్నారు. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించాక.. త్వరలోనే ఆతిశీ కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా

**(1వపేజీ తరువాయి)** ఆమె ఆప్‌నకు తిరుగులేని ఛాయిస్.. ఢిల్లీ సీఎం పీఠంపై ఆతిశీనే ఎందుకు..?

ఆతిశీ క్యాబినెట్‌లో డిప్యూటీ సీఎం పదవి ఉండదని, ఆమె సెప్టెంబర్ 26-27 తేదీల్లో జరిగే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉందని సమాచారం. ఆతిశీని తదుపరి సీఎంగా ఎంపిక చేయడంపై మంత్రి గోపాల్ రాయ్ మాట్లాడారు. "పరీక్ష కాలంలో ఆతిశీకి ఈ బాధ్యతలు అప్పగించాం. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఏజెన్సీలను దుర్వినియోగం చేస్తున్నారు. అలాంటి ప్రయత్నాలను ఆప్ భగ్నం చేసింది" అన్నారు.

ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై సీఎం కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ఇటీవల తిహాడ్ జైలు నుంచి విడుదలైన ఆయన సీఎం పదవికి రాజీనామా చేస్తానని ఆదివారం ప్రకటించారు. ఇందులో భాగంగా మంగళవారం తన రాజీనామాను ఎల్జీకి అందజేశారు. ఢిల్లీ ప్రజలు తనకు నిజాయతీపరుడని సర్టిఫికెట్ ఇచ్చే వరకు ఆ పదవిని చేపట్టబోనని ఆయన ప్రతినబూనారు.


## 'బుల్డోజర్ న్యాయం' ఆపండి

**(1వపేజీ తరువాయి)** ఆలస్యమవుతుందన్న ప్రభుత్వ భయాలను కొట్టిపారేసింది. "వచ్చే విచారణ తేదీ వరకు మీ చర్యలను ఆపమని మేం కోరినంత మాత్రాన కొంపలేం మునిగిపోవు" అని జస్టిస్ బి.ఆర్.గవాయ్, కె.వి.విశ్వనాథన్ వ్యాఖ్యానించారు.

ఈ నెలలో ఇప్పటికే రెండు సార్లు వివిధ రాష్ట్రాలు చేపట్టిన 'బుల్డోజర్ చర్యల'పై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ప్రాక్టీస్‌ను హీరోయిజంగా చూపే యత్నం చేయవద్దని హెచ్చరించింది. తమ అనుమతులు లేకుండా ఎటువంటి కూల్చివేతలు చేపట్టొద్దని తేల్చిచెప్పింది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు కూడా నోటీసులు జారీ చేస్తామని వెల్లడించింది.మహారాష్ట్ర, ఝార్ఖండ్, జమ్మూ కశ్మీర్, హరియాణల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో ఈసీకి నోటీసులు ఇస్తామని చెప్పడం ప్రాధాన్యం సంతరించుకొంది. ఈ రాష్ట్రాల్లో చాలా చోట్ల భాజపా అధికారంలో ఉంది. అదే సమయంలో బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపు విషయంలో మాత్రం తమ ఆదేశాలు వర్తించవని తేల్చిచెప్పింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే, సీయూ సింగ్ వాదనలు వినిపించారు. ఇప్పటికే సెప్టెంబర్ 2వ తేదీన జరిగిన వాదనల్లో దేశంలో ఎక్కడా ఈ తరహా చర్యల్లో మార్గదర్శకాలను పాటించడంలేదని పేర్కొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
హైదరాబాద్
బుధవారం
18, సెప్టెంబర్, 2024





## అక్టోబర్ ఒకటి వరకు ఆగండి.. బుల్డోజర్ చర్యలపై సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ- నవభూమి:** అక్రమ నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చివేసే ప్రక్రియకు సుప్రీంకోర్టు బ్రేక్ వేసింది. అక్టోబర్ ఒకటో తేదీ వరకు అలాంటి చర్యలను నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది. బుల్డోజర్ వినియోగంపై మళ్లీ వాదనలు చేపట్టే వరకు ఆ చర్యలను ఆపేయాలన్నది. వచ్చే విచారణ వరకు కూల్చివేతలను ఆపేస్తే .. ఆకాశం ఏమీ ఊడిపడదు అని కోర్టు పేర్కొన్నది. జస్టిస్ బీఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది. అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో కూల్చివేయడాన్ని తప్పుపడుతూ ఇటీవల సుప్రీంకోర్టు పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ విధానాన్ని గొప్పగా చిత్రీకరించడాన్ని కూడా అత్యున్నత న్యాయస్థానం తప్పుపట్టింది. ఎన్నికల సంఘానికి కూడా వార్నింగ్ ఇచ్చింది. రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, చెరువుల్లో జరిగిన ఆక్రమణల విషయంలో తమ తీర్పు వర్తించదని కోర్టు చెప్పింది.

# నైట్ షిఫ్ట్‌కు మహిళలను వద్దనలేం: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ- నవభూమి:** నైట్ షిఫ్ట్‌లో పనిచేసే మహిళలను అడ్డుకోలేమని సుప్రీంకోర్టు తెలిపింది. రాత్రి పూట పని చేయకూడదని వాళ్లకు చెప్పలేమని కోర్టు స్పష్టం చేసింది. నైట్ షిఫ్ట్‌ల నుంచి మహిళా డాక్టర్లకు విముక్తి కల్పిస్తూ బెంగాల్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. మహిళలకు మినహాయింపులు అవసరం లేదని, వాళ్లకు కేవలం సమాన అవకాశాలు కావాలని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఘటనపై నమోదు అయిన సుమోటో కేసు విచారణ సమయంలో కోర్టు పేర్కొన్నది. సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పునిచ్చింది. జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. మహిళ భద్రత దృష్ట్యా.. మహిళా డాక్టర్లు రాత్రిపూట పనిచేయ వద్దు అని కోర్టులో కేసు దాఖలైంది.రాత్రిపూట పనిచేయవద్దు అని మహిళలకు ఎలా చెబుతాం, వాళ్లకు మినహాయింపులు కాదు, సమాన అవకాశాలు కావాలి, అన్ని పరిస్థితుల్లోనూ పనిచేసేందుకు మహిళా డాక్టర్లు ఆసక్తిగా ఉన్నారని, వాళ్లు కచ్చితంగా అన్ని పరిస్థితుల్లో పనిచేయాలని, బెంగాల్ సర్కారు తమ నిర్ణయాన్ని సరి చేసుకోవాలని, 12 గంటల షిఫ్ట్‌ను దాటేసి మహిళలు పనిచేయరాదు అని చెప్పలేమని, సైనిక దళాల్లో రాత్రి పూట పనిచేసే మహిళలు ఉన్నారని ధర్మాసనం తెలిపింది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం మహిళా డాక్టర్లకు రక్షణ ఇచ్చేందుకు వెనుకాడితే, అప్పుడు కేంద్ర ప్రభుత్వం వాళ్లకు రక్షణ ఇస్తుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలిపారు.నైట్ షిఫ్ట్ విషయంలో సవరణ చేస్తూ కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని బెంగాల్ సర్కారు తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ తెలిపారు.

## ఫుడ్ డెలివరీ బాయ్ చేతివాటం.. ఇంటి ముందు ఉంచిన షూ చోరీ..



**న్యూఢిల్లీ- నవభూమి:** నోయిడా సెక్టార్ 73లోని ఓ అపార్ట్‌మెంట్‌కు ఫుడ్ డెలివరీ చేసేందుకు వెళ్లిన డెలివరీ బాయ్.. ఓ ఫ్లాట్ బయట ఉంచిన షూని దొంగలించాడు. మెట్లు దిగుతూ షూను తన బ్యాగ్‌లో వేసుకుని అక్కడి నుంచి ఉడాయించాడు. కొద్దిసేపటికి షూ కనిపించకపోవడంతో నివాసితులు సీసీటీవీ ఫుటేజ్‌ని తనిఖీ చేశారు. అప్పుడే స్విగ్గీ డెలివరీ బాయ్ నిర్వాకం బయటపడింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

## బుల్డోజర్ న్యాయం రాజ్యాంగ విరుద్ధం : అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ- నవభూమి:** అక్టోబర్ 1 వరకూ దేశ వ్యాప్తంగా ఏ ప్రాంతంలోనైనా కోర్టు అనుమతి లేకుండా ఎలాంటి కూల్చివేతలు చేపట్టరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే రహదారులు, ఫుట్‌పాత్‌ల వంటి బహిరగం ప్రదేశాల్లో అనధికార నిర్మాణాలకు ఈ ఉత్తర్వులు వర్తించబోవని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలతో తదుపరి విచారణ జరిగే అక్టోబర్ 1 వరకూ దేశవ్యాప్తంగా బుల్డోజర్ల దూకుడుకు అడ్డుకట్ట పడనుంది.
కాగా, సుప్రీంకోర్టు తీర్పును సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ స్వాగతించారు. బుల్డోజర్ కూల్చివేతలతో న్యాయం జరగదు..ఇది రాజ్యాంగ విరుద్ధం, బుల్డోజర్‌తో ప్రజలను భయపెట్టడం సరైంది కాదని వ్యాఖ్యానించారు. విపక్షాల గొంతు నొక్కేందుకే ఉద్దేశపూర్వకంగానే బుల్డోజర్‌ను తెరపైకి తీసుకొచ్చారని స్పష్టం చేశారు. బుల్డోజర్‌ను నిలువరించేలా సుప్రీంకోర్ట్ జారీ చేసిన ఆదేశాలకు తాను సర్వోన్నత న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.సుప్రీంకోర్టు ఆదేశాలతో బుల్డోజర్లు ఆగిపోతాయని, న్యాయస్థానం ద్వారా న్యాయం జరుగుతుందనే ఆశ చిగురించిందని అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు.పేదల పైనే బుల్డోజర్లను ప్రయోగిస్తున్నారని, పెద్దల ఆక్రమణలు, కబ్జాలపై బుల్డోజర్లు కన్నెత్తి చూడవని అన్నారు. బుల్డోజర్‌తోనే న్యాయం జరుగుతుందని సీఎం, యూపీ ప్రభుత్వం, కాషాయ నేతలు ప్రచారం చేస్తున్నారని అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు.

## కోల్‌కతా పోలీస్ కమిషనర్‌గా మనోజ్ వర్మను నియమించిన బెంగాల్ ప్రభుత్వం



**న్యూఢిల్లీ- నవభూమి:** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కోల్‌కతా పోలీస్ కమిషనర్ గా ఐపీఎస్ అధికారి మనోజ్ కుమార్ వర్మ ను నియమించింది. ఈ మేరకు బెంగాల్ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. మనోజ్ వర్మకు పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు అప్పగించింది. కాగా, అంతకుముందు కోల్‌కతా సీపీగా ఉన్న వినీత్ గోయల్‌కు ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఆందోళన చేస్తున్న వైద్యుల అభ్యర్థన మేరకు వినీత్ గోయల్‌ను విధుల నుంచి తప్పించింది. ఆయనతోపాటు వైద్య శాఖకు చెందిన పలువురు అధికారులను కూడా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. వారి స్థానంలో కొత్త అధికారులను నియమించనున్నట్లు వెల్లడించింది. ఇందులో భాగంగానే కోల్‌కతా సీపీగా మనోజ్ కుమార్ వర్మను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు జూనియర్ డాక్టర్ల ఆందోళన కొలిక్కి వచ్చింది. కోల్‌కతాలో నెలరోజులకు పైగా ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యుల డిమాండ్లు నెరవేర్చేందుకు దీదీ ప్రభుత్వం అంగీకరించింది నాలుగుసార్లు రద్దు అయిన తర్వాత సోమవారం రాత్రి జూనియర్ డాక్టర్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. దాదాపు ఆరు గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో వైద్యులు ఐదు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఐదు డిమాండ్లలో మూడింటికి మమతా సర్కార్ అంగీకరించింది. ఈ మేరకు వారి డిమాండ్లు నెరవేర్చే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే వైద్యులతో సమావేశం ముగిసిన గంటల వ్యవధిలోనే కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్, వైద్యశాఖకు చెందిన ఇద్దరు అధికారులను తొలగిస్తున్నట్టు ప్రకటించింది.

## షూ వదలమన్నందుకు.. వైద్యుడిపై రోగి బంధువు దాడి




**భావ్‌నగర్-నవభూమి:** గుజరాత్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుడిపై రోగి బంధువులు దారుణంగా దాడి చేశారు. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.గుజ రాత్‌లో గల భావ్‌నగర్ జిల్లాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఘటన చోటు చేసుకుంది. గదిలోకి వచ్చే ముందు షూ తొలగించి రావాలని రోగి బంధువులకు వైద్యుడు జల్దీప్ సింగ్ గోహిల్ సూచించాడు. దీంతో అక్కడ ఘర్షణ చోటు చేసుకుంది. ఈ క్రమంలో రోగి బంధువులు సదరు వైద్యుడిపై దాడి చేశారు కింద పడేసి చితకొట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడే ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. సెప్టెంబర్ 12వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## పండుగలకు ముందు సామాన్యులకు షాక్.. భారీగా పెరుగుతున్న గోధుమ పిండి ధరలు..!



**న్యూఢిల్లీ- నవభూమి:** పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఓ వైపు కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అదే సమయంలో వంటనూనెల ధరలు సైతం పెరుగుతున్నాయి. తాజాగా గోధుమ పిండి ధరలు సైతం పెరుగుతుండడంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. గత కొన్ని వారాలుగా గోధుమ పిండి ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం గోధుమల సరఫరా తగ్గడమేనని తెలుస్తున్నది. హోల్‌సేల్ మార్కెట్‌లో పిండి ధరలు కనీసం 20శాతం వరకు పెరిగాయి. ధరల నుంచి ఊరట కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని సవరించింది. త్వరలోనే దసరా, దీపావళి పండగలకు ముందు పిండి ధరల పెరుగుదల సామాన్యులకు కష్టాలు పెంచుతున్నాయి. హోల్‌సేల్ మార్కెట్‌లో పిండి ధర క్వింటాల్‌కి రూ.2250 నుంచి రూ.2800 వరకు పెరిగింది.పిండి పెరుగుదల నేపథ్యంలో బ్రెడ్, మఫిన్స్, నూడుల్స్, పాస్తా, బిస్కెట్స్, కేక్, కుకీలు తదితర ఉత్పత్తుల ధరలపై సైతం ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. పిండి ధరల పెరుగుదల నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా గోధుమల నిలువలు సరిపడా ఉన్నాయని పేర్కొంది. అతే కాకుండా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని వ్యాపారులు, టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు, చైన్ రిటైలర్స్, ప్రాసెసర్స్‌కు వర్తించే గోధుమల స్టాక్ పరిమితిని సవరించింది. 2024 రబీలో 1129 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను సేకరించారు. గోధుమ నిల్వ పరిమితి పోర్టల్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం అన్ని గోధుమలను నిల్వ చేసే సంస్థలను కోరింది. స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పేర్కొంది. ఆయా స్టాక్ వివరాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారులు పర్యవేక్షించనున్నారు.

## ఆర్‌జీ కార్ మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ఫామ్ హౌస్‌లో ఈడీ సోదాలు



**న్యూఢిల్లీ- నవభూమి:** ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్ ఫామ్ హౌస్ లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన అనంతరం ఆయన ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వైద్యురాలి ఘటనలో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు (%జశీతీతీబజ్‌ఱశీఅ ఝంవ%) వెల్లువెత్తాయి. ఆసుపత్రికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కోల్‌కతా పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు.ఈ కేసు నేపథ్యంలో తాజాగా ఉత్తర కోల్‌కోతలోని ప్రొ. సందీప్ ఘోష్‌కు చెందిన ఫామ్ హౌస్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ తీుఱఅం%) అధికారులు మంగళవారం తెల్లవారుజామున సోదాలు నిర్వహించారు. మరోవైపు సందీప్ నివాసంతోపాటు ఆ ఆసుపత్రికి వైద్య పరికరాలు సరఫరా చేసిన సంస్థ, ముందులు విక్రయించిన సంస్థలపై ఇప్పటికే ఈడీ దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే.

## అతీశి డమ్మీ సీఎం కాదు : ఢిల్లీ మంత్రి కైలాష్ గెహ్లాట్



**న్యూఢిల్లీ- నవభూమి:** ఢిల్లీ నూతన సీఎంగా అతీశిఎన్నికవడంతో పలువురు నేతలు ఆమెకు అభినందనలు తెలుపుతున్నారు. ఢిల్లీ ఆప్ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన అతీశి ఇక ఢిల్లీ నూతన సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే అతీశి డమ్మీ సీఎం అని, అరవింద్ కేజ్రీవాల్ కనుసన్నల్లోనే ఆమె పాలన సాగిస్తారని బీజేపీ ఆరోపించింది. కాషాయ పార్టీ ఆరోపణలను ఢిల్లీ మంత్రి కైలాష్ గెహ్లాట్ తోసిపుచ్చారు. అతీశిని ఆప్ శాసనసభాపక్ష నేతగా, ఢిల్లీ తదుపరి సీఎంగా ఎమ్మెల్యేలందరూ ఏకగ్రీవంగా అంగీకరించారని పేర్కొన్నారు.బీజేపీ చవకబారు విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాగా, ఢిల్లీ సీఎంగా అతిశీ అద్భుతంగా పనిచేస్తారని తాను ఆశిస్తున్నానని, ఆమెకు అభినందనలు తెలియచేస్తున్నానని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా పేర్కొన్నారు. పట్నాలో మంగళవారం మనోజ్ ఝా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ నూతన సీఎంగా పాలనా పగ్గాలు చేపట్టనున్న సందర్భంగా అతిశీకి శుభాకాంక్షలు తెలిపారు.ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేసి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును కోరతానని రెండ్రోజుల కిందట కేజ్రీవాల్ వెల్లడించారని, కేజ్రీవాల్ బాటలో అతిశీ మెరుగైన సామర్థ్యం కనబరిచి తన పదవికి న్యాయం చేస్తారని తాను ఆశిస్తున్నానని చెప్పారు.కాగా, ఢిల్లీ తదుపరి సీఎం ఎవరన్నదానిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అందరూ ఊహించినట్లే మంత్రి అతిశీ ని కొత్త సీఎంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఖరారు చేసింది. ఈ మేరకు ఆమె పేరును తాజాగా ప్రకటించింది.

## ఢిల్లీ నూతన సీఎం అతిశీకి మనోజ్ ఝా శుభాకాంక్షలు




**న్యూఢిల్లీ- నవభూమి:** ఢిల్లీ సీఎంగా అతిశీ అద్భుతంగా పనిచేస్తారని తాను ఆశిస్తున్నానని, ఆమెకు అభినందనలు తెలియచేస్తున్నానని ఆర్జేడీ ఎంపీ మనోజ్ ఝా పేర్కొన్నారు. పట్నాలో మంగళవారం మనోజ్ ఝా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఢిల్లీ నూతన సీఎంగా పాలనా పగ్గాలు చేపట్టనున్న సందర్భంగా అతిశీకి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేసి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును కోరతానని రెండ్రోజుల కిందట కేజ్రీవాల్ వెల్లడించారని, కేజ్రీవాల్ బాటలో అతిశీ మెరుగైన సామర్థ్యం కనబరిచి తన పదవికి న్యాయం చేస్తారని తాను ఆశిస్తున్నానని చెప్పారు.కాగా, ఢిల్లీ తదుపరి సీఎం ఎవరన్నదానిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అందరూ ఊహించినట్లే మంత్రి అతిశీ )ని కొత్త సీఎంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఖరారు చేసింది. ఈ మేరకు ఆమె పేరును తాజాగా ప్రకటించింది. ఇవాళ సీఎం కేజ్రీవాల్ నివాసంలో శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఢిల్లీ తదుపరి సీఎంగా అతిశీని కేజ్రీ ప్రతిపాదించారు.కేజ్రీ ప్రతిపాదనకు పార్టీ ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారు. దీంతో ఆమె శాసనసభాపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు.మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ అరెస్టైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో శుక్రవారం ఆయన తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత ఆదివారం ఆప్ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి తొలిసారి ప్రసంగించారు. ఈ సందర్భంగా తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు.

## బాణాసంచా గోడౌన్‌లో పేలుడు.. నలుగురి మృతి: ఆరుగురికి గాయాలు



**న్యూఢిల్లీ- నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని బాణాసంచా ఫ్యాక్టరీ గోడౌన్‌లో పేలుడు( సంభవించింది. ఫిరోజాబాద్‌లోని నౌషేరాలో ఆ బ్లాస్ట్ జరిగింది. ఈ ఘటనలో నలుగురు మరణించగా, మరో ఆరు మంది గాయపడ్డారు. పేలుడు ధాటికి ఇళ్లు కూలిపోయింది. ఆ ఇంటి శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నట్లు తెలుస్తోంది. శిఖోహాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో బాణాసంచాను నిలువ చేశారు. అక్కడ ఈ భారీ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి సమీపంలోని ఓ ఇంటి రూఫ్ కూలిపోయింది. శిథిలాల నుంచి పది మంది బాధితులను తరలించారు. ఆరుగురికి ఆస్పత్రిలో చికిత్స జరుపుతున్నారు. ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని ఆగ్రా రేంజ్ ఐజీ దీపక్ కుమార్ తెలిపారు.

## ఇన్‌స్టాలో రీల్స్ కోసం.. నడిరోడ్డుపై శవంలా!



**లక్నో- నవభూమి:** యూపీ పోలీసులు నడిరోడ్డుపై పడి ఉన్న ఒక శవాన్ని అరెస్ట్ చేశారు. శవమంటే నిజంగా శవం కాదు. సామాజిక మాధ్యమంలో పేరు తెచ్చుకోవడానికి కస్గంజ్ జిల్లాలో నడిరోడ్డుపై శవంలా పడుకున్న ముకేశ్ కుమార్, స్నేహితులైన కొందరు యువకులను అరెస్ట్ చేశారు. ఇతడు ఎర్రటి చాపపై పడుకుని ఉండగా, మెడలో దండ వేసి ఒంటిపై తెల్లటి గుడ్డ కప్పారు. అతని ముక్కులో దూది కూడా పెట్టి అతడిని అచ్చం శవంలా నడిరోడ్డుపై ఉంచిన అతని స్నేహితులు ఇన్‌స్టాలో రీల్ కోసం దానిని వీడియో తీయడం ప్రారంభించారు.దీంతో పెద్దయెత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ముకేశ్ కుమార్, స్నేహితులను అరెస్ట్ చేశారు. దీనిపై సామాజిక మాధ్యమంలో పలువురు విమర్శలతో విరుచుకుపడ్డారు. వ్యూలు, లైక్‌ల కోసం వీరు ఏమన్నా చేస్తారు అని ఒకరు, ఇలాంటి చర్యల ద్వారా వీరు సమాజానికి చాలా చెడు సందేశాన్ని ఇస్తున్నారు, ప్రపంచమంతా ఇలాంటి వింత, పిచ్చి మనుషులతో నిండిపోతున్నది అని మరికొందరు కామెంట్లు చేశారు.

## జియో సేవల్లో అంతరాయం.. నెట్‌వర్క్ రావట్లేదంటూ సోషల్ మీడియాలో పోస్టులు





**న్యూఢిల్లీ- నవభూమి:** దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ టెలికం రిలయన్స్ జియో సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఇవాళ చాలా ప్రాంతాల్లో జియో నెట్‌వర్క్‌లో సమస్యలు తలెత్తాయి దీంతో యూజర్లు నెట్‌వర్క్ రావట్లేదంటూ సోషల్ మీడియాలో వరుస పోస్టులు పెడుతున్నారు. ముఖ్యంగా ముంబైలో చాలా గంటల పాటు జియో సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు వినియోగదారులు నివేదించారు. గంట వ్యవధిలోనే డౌన్‌డిటెక్టర్ లో 10 వేల ఫిర్యాదులు వచ్చాయి. అందులో 67 శాతం మంది వినియోగదారులు సిగ్నల్ లేదని ఫిర్యాదు చేయగా.. 20 శాతం మంది మొబైల్ ఇంటర్నెట్ సమస్యలను ఎదుర్కొన్నారు. మరో 14 శాతం మంది జియో ఫైబర్‌లో సమస్యలు నివేదించారు. అయితే, ఐడీసీ డేటా సెంటర్‌లో అగ్ని ప్రమాదం కారణంగా నెట్‌వర్క్ డౌన్ అయినట్లు పలువురు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే, ఈ సమస్యపై కంపెనీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.

## బీజేపీ ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం.. వందే భారత్ రైలు ప్రారంభిస్తుండగా..



ఇటావా: ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఇటావా బీజేపీ ఎమ్మెల్యే సరితా బదౌరియాకు రైలు ప్రమాదం తప్పింది. ఆగ్రా-వారణాసి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించే కార్యక్రమంలో ప్రమాదవశాత్తూ ఆమె రైలు పట్టాలపై పడిపోయారు. అప్రమత్తమైన అధికారులు, పోలీసులు హుటాహుటిన ఎమ్మెల్యేను కాపాడి ఆస్పత్రికి తరలించారు. ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రోజున మరో ఆరు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. అహ్మదాబాద్- భుజ్ మధ్య తిరిగే నమో భారత్ రైలు ఆయన ప్రత్యక్షంగా ప్రారంభించగా మిగతా రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. అయితే ఆగ్రా-వారణాసి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించే కార్యక్రమానికి ఇటావా ఎమ్మెల్యే సరితా బదౌరియా ముఖ్య అతిథిగా వెళ్లారు. సాయంత్రం 6గంటల సమయంలో రైలు ఇటావా స్టేషన్‌కు చేరుకుంది. అయితే అది బయలుదేరే సమయంలో జెండా ఊపేందుకు ఎమ్మెల్యే బదౌరియా సిద్ధమయ్యారు.కార్యక్రమానికి పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు తరలిరావడంతో ఎమ్మెల్యే జెండా ఊపే సమయంలో ఒక్కసారిగా తోపులాట జరిగింది. కొంతమంది వచ్చి 61సంవత్సరాల బదౌరియాపై పడ్డారు. దీంతో ఆమె ఒక్కసారిగా తూలిపోయి ప్లాట్ ఫామ్ పైనుంచి రైలు పట్టాలపై పడిపోయారు.



# ఉద్యోగులకు హక్కులు

ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బంది అందరినీ అధికరణ 33 పరిధి లోకి తీసుకువచ్చేందుకు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ప్రభుత్వోద్యోగిగా ఉద్యోగ భద్రతను కోరుకొంటున్న పక్షంలో వారు తమ ప్రాథమిక హక్కులను పరిత్యజించాలి.


నష్టాలను చవిచూస్తున్న ప్రభుత్వరంగ సంస్థ (పిఎస్‌యు) ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణకు చర్యలు చేపట్టే ముందు, ఆ సంస్థ సిబ్బందిలో మూడో వంతు మందిని స్వచ్ఛంద ఉద్యోగవిరమణ పథకం కింద పంపించివేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేసేవారికి భారీ ప్యాకేజీలు ఇవ్వవలసివుంటుంది. ఎయిర్ ఇండియాలో మొత్తం నలభై వేల మంది సిబ్బంది వున్నారు. ఇతర ప్రభుత్వరంగ సంస్థలలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా వున్నది. ప్రభుత్వ రంగ ఎరువుల ఫ్యాక్టరీ ఒకటి గత ఇరవై సంవత్సరాలుగా మూతపడివున్నది. అయితే, ఆ ఫ్యాక్టరీలో ఉద్యోగి అయిన నా సహపాఠి ఒకరు ఈ ఇరవై ఏళ్ళుగా నెలనెలా ఠంచన్‌గా వేతనభత్యాలు పొందుతూనే వున్నాడు! వేతన భత్యాల విషయంలో ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగానే పరిగణిస్తున్నారు. అయినా జవాబుదారీగా వుండడానికి పిఎస్‌యులు నిరాకరిస్తున్నాయి. పిఎస్‌యులకు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నదని, కనుక ప్రభుత్వ శాఖలలా పిఎస్‌యులు జవాబుదారీగా వుండవల్సిన అవసరంలేదని వాటి ఉద్యోగులు వాదిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ కార్యదర్శి ఒకరు ఒక అంశంపై అధ్యయనం నిర్వహించమని ఒకసారి నన్ను కోరారు. దీనికి వివిధ ప్రభుత్వ శాఖల ఆమోదం పొందడం చాలా ఇబ్బందికరమయింది. దీంతో ఆ కార్యదర్శి ఒక పిఎస్‌యు మేనేజింగ్ డైరెక్టర్‌ను పిలిచి నాకు కాంట్రాక్టు ఇవ్వమని ఆదేశించారు. పిఎస్‌యు ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగానైనా పరిగణించాలి లేదా ఒక వ్యాపార సంస్థ ఉద్యోగులుగానైనా పరిగణించాలి. ప్రభుత్వోద్యోగులుగా పరిగణిస్తే ఒక పిఎస్‌యు నుంచి ఏదైనా ఒక ప్రభుత్వ శాఖకు బదిలీ చేయడానికి అవకాశముంటుంది. అవసరాల కంటే ఎక్కువగా వున్న పిఎస్‌యు సిబ్బంది, ప్రభుత్వోద్యోగులను ఉమ్మడి ఉద్యోగులుగా పరిగణించేందుకు ఒక చట్టాన్ని తీసుకురావాలి. అప్పుడు ఏదైనా ఇతర ప్రభుత్వరంగ సంస్థ లేదా ప్రభుత్వ శాఖ వారిని తమ తమ విభాగాలలోకి తీసుకోవచ్చు. ప్రభుత్వోద్యోగులుగా కాకుండా ఒక వ్యాపారసంస్థ ఉద్యోగులుగా పరిగణించిన పక్షంలో ఎయిర్ ఇండియా సిబ్బందికి లాభదాయక విఆర్‌ఎస్ ఇచ్చే బదులు వారిని తొలగించే ఆస్కారముంటుంది. ప్రభుత్వోద్యోగులతో సమస్య మరింత క్లిష్టమైనది. ప్రజలకు 'సేవ' చేసేందుకు వారిని నియమిస్తున్నారు. అయితే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా సరే బంగారు ఆభరణాల వర్తకులను అడగండి. తాము విక్రయించే ఆభరణాలు, బంగారాన్ని అత్యధికంగా కొంటున్నది ప్రభుత్వోగులేనని తప్పకుండా సమాధానమిస్తారు. ప్రభుత్వోద్యోగులు బంగారాన్ని కొనడానికి గతంలో పాత కరెన్సీ నోట్లతో వచ్చేవారని, ఇప్పుడు కొత్త కరెన్సీ నోట్లతో వస్తున్నారని ఒక వర్తకుడు నాతో అన్నాడు. అతని వ్యాపారం గతంలోవలే వర్థిల్లుతోంది. ప్రజలకు సేవలు చేయడానికి నియమితులైనవారు వారి దోపిడీదారులుగా రూపొందుతున్నారు! పైపెచ్చు ఉద్యోగులుగా తమకు కొన్ని ప్రాథమిక హక్కులు ఉన్నాయని, వాటిని కాపాడాలని ప్రభుత్వోద్యోగులు వాదిస్తారు. వేతన భత్యాలు, బదిలీలు, పదోన్నతుల విషయంలో న్యాయం చేయాలని ప్రభుత్వోద్యోగులు ఉన్నత న్యాయస్థానాలను ఆశ్రయిస్తుంటారు. దేశవ్యాప్తంగా ఈ వ్యాజ్యాలు సదా వేల సంఖ్యలో ఉంటాయనడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వోద్యోగులకు లభించే ఉద్యోగ భద్రత మొదలైన ప్రయోజనాలు కచ్చితంగా తమకు లభించేలా చూడడం ప్రభుత్వ బాధ్యత అని సర్కారు సిబ్బంది అంటారు. అదే సమయంలో సామన్య పౌరునికి వుండే ప్రాథమిక హక్కులు తమకు కూడా తప్పకుండా వుండాలని డిమాండ్ చేస్తున్నారు. సైనిక దళాల విషయంలో పరిస్థితి భిన్నమైనది. రక్షణ శాఖ సిబ్బందికి ప్రాథమిక హక్కులు లేకుండా చేసే చట్టాన్ని తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగంలోని అధికరణ 33 అధికారమిచ్చింది ('రక్షణ దళాలకూ, శాంతిభద్రతల రక్షణకూ వినియోగింపబడే దళాలకూ, గూఢచారిదళాలకూ, ఈ మూడు దళాలకూ ఉపయుక్తమైన టెలీకమ్యూనికేషన్‌లో పనిచేసే వారికి విధి నిర్వహణ, క్రమశిక్షణ దృష్ట్యా ప్రాథమిక హక్కులు ఎంత మేరకు వర్తించునో అను విషయాలపై పార్లమెంటుకు చట్టాన్ని చేసే అధికారం వున్నది. ఈ అధికారం క్రింద పార్లమెంటు చేయు చట్టం రక్షణ దళాల విషయంలో ప్రాథమిక హక్కుల అనుభవాన్ని పరిమితం చేయవచ్చు, ఉపసంహరించవచ్చు' అని అధికరణ పేర్కొంది). ఈ కారణంగా ప్రమోషన్లు మొదలైన విషయాలలో సైనికోద్యోగులు ఉన్నతన్యాయస్థానాలను ఆశ్రయించడం రాజ్యాంగ విరుద్ధం. పిఎస్‌యు ఉద్యోగులు, ప్రభుత్వ సిబ్బంది అందరినీ అధికరణ 33 పరిధిలోకి తీసుకువచ్చేందుకు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ప్రభుత్వోద్యోగిగా ఉద్యోగ భద్రతను కోరుకొంటున్న పక్షంలో వారు తమ ప్రాథమిక హక్కులను పరిత్యజించాలి.

# సాంకేతిక విద్య - ఉపాధిలో మిథ్య



1990 వరకు ఇంజినీరింగ్ చేసే వారందరికీ ఉన్నతమైన ఉపాధి లభించేది. కానీ కాలక్రమేణా ఇంజినీరింగ్ కళాశాలల పెంపు, నాణ్యత లేని సాంకేతిక కళాశాలలో పేలవమైన బోధన వంటి అనేక కారణాల వలన ఇంజినీరింగ్ చేసే వారికి ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. వీటికి గల కారణాలు తెలుసుకునే ముందు 1947 కి ముందు పరిస్థితి చూద్దాం. మన దేశంలో 19వ శతాబ్దం మధ్య కాలంలోనే అధికారికంగా సాంకేతిక విద్య ప్రారంభం అయ్యింది. బ్రిటీష్ ఇండియా ఇంజనీర్లక శిక్షణ లక్ష్యంగా 1875లో కూపర్స్ హిల్ కాలేజ్ ఫౌండేషన్ ఏర్పాటైంది. 1902లో విధి విధానాలు రూపొందించే విశ్వవిద్యాలయాల కమిషన్, 1904లో భారత విద్యా విధాన తీర్మానం, 1913లో సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పే గవర్నర్ జనరల్ విధాన ప్రకటన చేయబడ్డాయి. బెంగళూరులో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐయస్సీ) స్థాపన, కాన్పూర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ షుగర్ టెక్స్‌టైల్ లెదర్ టెక్నాలజీ, 1905లో బెంగాల్‌లో ఎన్.సి.ఇ ఏర్పాటు, అనేక ప్రావిన్సులలో పారిశ్రామిక పాఠశాలలు స్థాపించబడ్డాయి. 1945 లో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఏర్పాటయింది. 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశ ఆర్థిక సామాజిక అభివృద్ధికి తోడ్పడేందుకు నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని అభివృద్ధి చేసే లక్ష్యంతో శాస్త్రవేత్తలు ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి) లు సృష్టించబడ్డాయి. ఆ తరువాత 1950 నుండి1960ల ప్రారంభంలో భారత పార్లమెంటు ప్రత్యేక చట్టాల ద్వారా మరికొన్ని జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఐఐటిలు ఏర్పాటు చేయబడ్డాయి. 2000లలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)లు ఆవిర్భవించాయి.

ఉపాధి తగ్గుముఖం:దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 15 లక్షలకు పైగా విద్యార్థులు ఇంజినీరింగ్ డిగ్రీతో బయటకు వస్తున్నారని, వీరిలో 2.5 లక్షలమంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని నాస్కం సర్వే తెలిపింది. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో 48 శాతం నిరుద్యోగులుగా ఉన్నారని నీతి ఆయోగ్ మాజీ వైస్ ఛైర్మెన్ రాజీవ్ కుమార్ ఒకానొక సందర్భంలో అన్నారు. స్టేటిస్ట నివేదిక ప్రకారం 2024లో భారతీయ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో ఉపాధి సామర్థ్యం 64 శాతం మాత్రమే ఉంది.




ర్యాంకింగ్స్:ప్రస్తుతం మన దేశంలో ప్రతిష్ఠాత్మక ఐఐటిలు 23, ఎన్ఐటిలు 31తో పాటుగా 6611 ప్రభుత్వ కళాశాలలు, 2265 ప్రైవేటు కళాశాలలు ఉన్నాయి. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం ఐఐటీ మద్రాస్, ఐఐటి ఢిల్లీ , ఐఐటీ బాంబే మొదటి మూడు స్థానాల్లో ఉండగా, ఐఐటి హైదరాబాద్ 8వ, ఐఐటి తిరుపతి 61వ స్థానాలలో నిలిచాయి. ప్రముఖ అంతర్జాతీయ క్యూయస్ వరల్డ్ యూనివర్సిటీ ఇచ్చిన ర్యాంకింగ్స్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఐఐటి బాంబే 118, ఐఐటి ఢిల్లీ 150, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 211వ స్థానాలలో ఉన్నాయంటే మిగిలిన కళాశాలలు ఏటువంటి పరిస్థితులలో ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరుసగా13వ సంవత్సరం అత్యుత్తమ ఇన్‌స్టిట్యూట్‌గా నిలిచింది.

ఉపాధి తగ్గుదలకు కారణాలు:

అంతర్జాతీయ ఫ్యాకల్టీ రేషియో, ఇంటర్నేషనల్ స్టూడెంట్ రేషియో సూచికలలో మన దేశం వెనుకబడి ఉంది. గత ఏడాది టీమ్ లీజ్ ఎడ్‌టెక్ ప్రచురించిన నివేదికలో బెంగళూరులో ఐటి రంగంలో ఫ్రెషర్‌లను నియమించు కోవడంలో 10 శాతం తగ్గుదల నమోదు చేసిందని తెలిపింది. నాస్కం నివేదిక ఐటి వర్క్ ఫోర్స్‌లో చేరిన 30 లక్షల ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 25 శాతం మందికి మాత్రమే ఉపాధి పొందుతున్నారని తేల్చింది. ఇంజనీరింగ్‌ను ఎంచుకునే విద్యార్థులకు గణితం, సైన్స్ పట్ల విషయావగాహన అవసరం. విద్యార్థులు ఈ రంగం డిమాండ్లను పూర్తిగా అర్థం చేసుకోకుండా వారి ఆసక్తులు, అభిరుచులతో సరిపోతుందో లేదో పూర్తిగా అర్థం చేసుకోకుండానే ఇంజనీరింగ్‌ని తీసుకుంటున్నారు. ఇది అసంతృప్తికి, ప్రేరణ లేకపోవటానికి, చివరికి నిరుద్యోగానికి దారితీస్తుంది. చాలా మంది విద్యార్థులు ఇంజనీరింగును ఎంచుకోవడానికి కారణం దీనిని సురక్షితమైన ఉపాధినిచ్చే వృత్తిగా భావిస్తున్నారు. కొంతమంది సామాజిక ఒత్తిడి కారణంగా లేదా వారి తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు ఇంజనీరింగ్లో ప్రవేశించడం ఫలితంగా కఠినమైన కోర్సులను కొనసాగించడానికి కష్టపడుతున్నారు. అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో విఫలమవు తున్నారు. చివరకు. గ్రాడ్యుయేషన్ తర్వాత నిరుద్యోగులుగా మారుతున్నారు. దీనికి ప్రధాన కారణం అనుభవం గల అధ్యాపకుల కొరత. మన దేశం యొక్క ఫ్యాకల్టీ, విద్యార్థుల నిష్పత్తి స్కోరు 16.2 ఉంది. ఇది ప్రపంచ సగటు 28.1 కంటే చాలా తక్కువగా ఉంది. మనదేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు డిమాండ్ కంటే అధికంగా కళాశాలల నుండి ఉత్తీర్ణులవుతున్నారు. అయితే వారిలో కొద్దిమందికి మాత్రమే ఇప్పటి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలలో శిక్షణ పొందుతున్నారని, 80 శాతం ఇంజనీర్ల పట్టభద్రులు తగిన సాంకేతిక నైపుణ్యాల లేమీతో ఉపాధి పొందలేకపోతున్నారని ఎంప్లాయబిలిటీ అసెస్‌మెంట్ కంపెనీ ఆస్పైరింగ్ మైండ్స్ నివేదిక తెలిపింది. దేశంలోని 3.84 శాతం ఇంజనీర్లు మాత్రమే స్టార్టప్‌లలో సాఫ్ట్‌వేర్ సంబంధిత ఉద్యోగాలకు అవసరమైన సాంకేతిక, అభిజ్ఞా, భాషా నైపుణ్యాలను కలిగి ఉన్నారని ఎంప్లాయబిలిటీ రిపోర్ట్ తెలిపింది. ఇంజనీర్లకు తక్కువ ఉపాధికి గల ప్రాథమిక కారణాలను ఈ నివేదిక అందించింది. కళాశాలలు లేదా విశ్వవిద్యాలయాలలో నేటి ఉద్యోగ విపణికి అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను నేర్పడం లేదని, కేవలం విషయ పరిజ్ఞానంకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని కమ్యూనికేషన్ నైపుణ్యాలు తక్కువగా ఉంటున్నాయని పేర్కొంది. పెరుగుతున్న సాంకేతికతను వంటపట్టించుకోవడం లేదని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, మొబైల్ డెవలప్‌మెంట్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో కేవలం 3 శాతం ఇంజనీర్లు మాత్రమే కొత్త యుగం సాంకేతిక నైపుణ్యాలను కలిగి ఉన్నారని తెలిపింది. తగిన ఇంటర్న్‌షిప్‌లు లేకపోవడం మరో కారణం. 40 శాతం ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు మాత్రమే ఇంటర్న్‌షిప్ చేస్తున్నారు. కేవలం 7 శాతం విద్యార్థులు మాత్రమే బహుళ ఇంటర్న్‌షిప్‌లు చేస్తున్నారు. 36 శాతం మాత్రమే తమ పాఠ్యాంశాలకు మించి ప్రాజెక్ట్‌లు చేస్తున్నారు. అందువల్ల మిగిలిన వారు వివిధ పరిస్థితులలో సమస్యలను పరిష్కరించలేక పోతున్నారు. తక్కువ ఉపాధిని పెంచే మరో సమస్య కళాశాలల్లో సబ్జెక్ట్ చాలా సైద్ధాంతిక పద్ధతిలో బోధించబడడం. 60 శాతం మంది అధ్యాపకులు పరిశ్రమలో భావనల అన్వయం గురించి తెలియజేయడం లేదు. 47 శాతం మంది మాత్రమే పరిశ్రమలలో చర్చలకు హాజరవుతున్నారు. ఈ విధానం విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, ఆవిష్కరణలను నిరోధిస్తుంది. ఇంజనీరింగ్‌లో పరిశోధన అభివృద్ధికి కేటాయించిన నిధుల కొరత మరో కారణం. తక్కువ కేటాయింపులు ఆవిష్కరణలను పరిమితం చేస్తుంది.

సమాజంపై ప్రభావం:

ఇంజనీర్ నిరుద్యోగ అధిక రేట్లు వ్యక్తులకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటాయి. గ్రాడ్యుయేట్‌లు ఆర్థిక అస్థిరత, తగ్గిన ప్రేరణ, విలువలేని భావాలను ఎదుర్కొంటారు. ఇంజనీరింగ్ ప్రతిభను తక్కువగా ఉపయోగించుకోవడం జాతీయ పురోగతికి, ఆర్థిక వృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఎడ్యుకేషన్, సస్టైనబిలిటీ అండ్ సొసైటీ ఓపెన్ యాక్సెస్ జర్నల్ అధ్యయనం ప్రకారం నిరుద్యోగులు మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉంది..ప్రధానంగా నిరాశ ఆందోళన వారి ఆరోగ్యం, కుటుంబ భద్రత, సాధారణంగా సమాజం యొక్క స్థిరత్వాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని తెలిపింది.

పరిష్కారాలు:

మన దేశంలో ఇంజనీర్లలో అధిక నిరోద్యోగిత సమస్యను పరిష్కరించడం చాలా కీలకం. ఇంజనీరింగ్ పాఠ్యాంశాలను పునరుద్ధరించాలి. ఆచరణాత్మక నైపుణ్యాలు, పరిశ్రమల సహకారాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను బహిర్గతం చేయడానికి ఇంజనీరింగ్ విద్యలో మార్పులు చేయాలి. ఎంట్రప్రెన్యూరియల్ మైండ్‌సెట్‌ను ప్రోత్సహించాలి. కాలం చెల్లిన కోర్సులను ఎత్తి వేయాలి. డేటా సైన్స్, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, సైబర్‌సెక్యూరిటీ లాంటివి ప్రవేశ పెట్టాలి. సాంకేతికతలలో నిరంతర అభ్యాసం నైపుణ్యం పెంచడంపై కళాశాలలు దృష్టి పెట్టాలి. కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, జట్టుకృషి భావోద్వేగ మేధస్సు వంటి మృదువైన నైపుణ్యాలను విద్యార్థులకు నేర్పాలి. నాణ్యత లేని కాలేజీలను మూసివేయాలి. దేశ బడ్జెట్‌లో ఏటా 0.8 శాతం మాత్రమే పరిశోధన అభివృద్ధి కోసం ఖర్చు చేస్తుంది. దక్షిణ కొరియా లాంటి దేశాల్లో ఉన్నట్లు ఈ శాతాన్ని 4.5 కి పెంచాలి. సమస్యలను పరిష్కరించి ఇంజనీరింగ్ విద్యకు సమగ్ర విధానాన్ని రూపొందించే బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది.

*జనక మోహన రావు దుంగ*
*యం.యస్సీ ( ఫిజిక్స్ & మ్యాథ్స్)*
*ఫోన్ 8247045230*

# జిల్లాలవారీ వర్గీకరణ సరైన నిర్ణయం!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల్లోని మొత్తం 59 ఉపకులాలకు భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన 15శాతం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన జిల్లాల వారీగా వర్గీకరణ చేయడమే సరైనది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారన్న ఖ్యాతి ఉన్నది. ఈ సామాజిక సంస్కరణ కోణంలోనే ఎస్సీల్లోని అసమానతలను తొలగించాలంటే ఎస్సీ రిజర్వేషన్లను జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేయడమే మార్గమని చంద్రబాబు నాయుడు నిర్ణయించారు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ముప్పై ఏళ్ళ పాటు చేసిన ఎన్నో పోరాటాల తర్వాత, భారత ప్రధాని మోదీ హామీతో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ సుప్రీంకోర్టులో వేగంగా ముందుకు కదిలింది. ఇదే సమయంలో మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు తెలుగుదేశం పార్టీ అధినేతగా మాజీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అందువల్లనే మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగలు 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో వాడవాడలా ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించారు. ఎన్డీఏ గెలుపే మాదిగల గెలుపుని నినదించారు. ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అఖండ మెజారిటీతో విజయం సాధించింది. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి స్థాయిలో పునరుద్ఘాటించారు. ఎట్టకేలకు 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్ర చూడ్ ఆధ్వర్యంలోని ఏడుగురు సభ్యులు గల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని ఒక చారిత్రాత్మక తీర్పును వెల్లడించింది.ఈ తీర్పు వెలువడిన నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లా శ్రీశైలంలో ఏర్పాటు చేయబడిన సభలో మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, జిల్లాల వారీగా వర్గీకరణ చేసి ఎస్సీలోని అన్ని ఉపకులాలకు సమన్యాయం చేస్తామని, గతంలోనే ఎస్సీ వర్గీకరణ చేసి ఎస్సీ ఉపకులాలకు సామాజిక న్యాయం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అంటూ సుప్రీంకోర్టు తీర్పుపై సానుకూలంగా స్పందించారు. ఆ తర్వాత జరిగిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేస్తామని తీర్మానం చేశారు. ఆగస్టు 15న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అమరావతిలో జరిగిన సభలో కూడా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. అయితే జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామని చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడంతో అనంతపురం జిల్లా మాదిగలు సంబరపడిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మాదిగలు అత్యధికంగా జనాభా కలిగిన జిల్లా అనంతపురం జిల్లా. అందువల్ల ఈ జిల్లాలో పేదరికం, వెనుకబాటుతనం, నిరుద్యోగిత ఎక్కువగా ఉంది. ఈ జిల్లాలో మాదిగలకు దాదాపు 12 శాతం రిజర్వేషన్లు రావడానికి అవకాశం ఉందని, మా బతుకులు బాగుపడిపోతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీల జనాభా 16శాతం. అందులో మాలలు 7.5శాతం, మాదిగలు 6.5శాతం, రెల్లి, ఇతర ఉపకులాలు 2శాతం జనాభా కలిగి ఉన్నాయి. ఇందులో వర్గీకరణ కోరుతున్న కులాల జనాభా 9.5శాతం, వర్గీకరణను వ్యతిరేకిస్తున్న మాలల జనాభా 8.5శాతం మాత్రమే, అంతిమంగా ఎస్సీ వర్గీకరణ కోరుకుంటున్న కులాల జనాభానే 1 శాతం ఎక్కువ ఉంది.తెలుగుదేశం పార్టీ ఆది నుండి మాదిగ సమాజానికి అండగా నిలుస్తూనే ఉంది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాదిగ సామాజికవర్గానికి చెందిన మహేంద్రనాథ్‌ను ఆర్థికశాఖ మంత్రిగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. అదేవిధంగా ఇదే తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం రాష్ట్ర హోం మంత్రిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనిత పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేకంగా ఎస్సీల విద్యాభివృద్ధి కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, అంబేద్కర్ విదేశీ విద్యా పథకం లాంటి 27 పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే. మాదిగల అభ్యున్నతి పట్ల తెలుగుదేశం పార్టీకి సానుకూల దృక్పథం ఉండడం వల్లనే ఈనాడు సుప్రీంకోర్టు తీర్పును ఆహ్వానిస్తూ విద్య, ఉద్యోగ రంగాల్లో వర్గీకరణ చేయడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు జిల్లాల యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేస్తామన్న చంద్రబాబునాయుడు నిర్ణయాన్ని మాదిగ, ఉపకులాలు వేనోళ్ల కొనియాడుతున్నాయి.

# తిలతర్పణపురి నరముఖి గణపతి

**భక్తి**



'తొండము నేకదంతమును...' అని ఆ ఆలయంలో గణేశుణ్ణి ప్రార్థించాలంటే కాస్త ఆలోచించాల్సిందే. ఎందుకంటే అక్కడ గణపతి తొండం, దంతం లేకుండా... నరముఖంతో దర్శనమిస్తాడు. ఈ ఆలయం తమిళనాడులోని పూన్‌తోట్టమ్ సమీపంలోని తిలతర్పణపురిలో (ప్రస్తుతం శీతలపతి (గ్రామంలో) ఉంది. గణపతి గజముఖుడిగా కాకుండా... మానవ ముఖంతో కనిపించే ఆలయం ఇదొక్కటేనంటారు. దీనికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన కథను స్థలపురాణం చెబుతోంది.నలుగుపిండితో పార్వతీదేవి ఒక బొమ్మను తయారు చేసి, దానికి ప్రాణం పోసింది. ద్వారానికి ఆ బాలుణ్ణి కాపలాగా పెట్టి స్నానానికి వెళ్ళింది. అంతలో శివుడు అక్కడికి వచ్చాడు. ఆయనను లోపలికి వెళ్ళకుండా ఆ బాలుడు అడ్డుకున్నాడు. దాంతో శివుడు ఆగ్రహించి... ఆ బాలుడి తలను ఖండించాడు. తరువాత పార్వతీ దేవి ద్వారా ఆ బాలుడి గురించి తెలుసుకొని... ఏనుగు శిరస్సును ఆ బాలుడి తలకు అతికించాడు. ఆ గజాననుడు తదనంతరం గణాధిపతి అయ్యాడు. తదనంతర కాలంలో... మునుల కోరిక మేరకు తిలతర్పణపురిలో ముక్తీశ్వరుడిగా శివుడు, స్వర్ణవల్లిగా పార్వతీదేవి కొలువయ్యారు. వినాయకుడు... గజముఖుడు కావడానికి ముందున్న రూపాన్ని చూడాలని శివుణ్ణి పార్వతి కోరగా... ఆయన అనుగ్రహించాడు. దానితో మానవ ముఖంతో గణేశుడు ఇక్కడ వెలిశాడు. పూర్వరూపంతో కనిపించే గణపతి కాబట్టి ఆయనను 'ఆది వినాయకర్' అంటారు. వాస్తవానికి ఈ ఆలయంలో ప్రధాన దైవం ముక్తీశ్వరుడు. కానీ ఇది 'నర గణపతి ఆలయం'గానే ప్రసిద్ధి చెందింది. ముక్తీశ్వరుడు, ఆయన దేవేరి స్వర్ణవల్లి, నర గణపతితోపాటు ఈ ఆలయంలో సూర్య, చంద్రుల విగ్రహాలు కూడా పూజలు అందుకుంటున్నాయి.

సుమారు 1400 ఏళ్ళ క్రితంనాటి ఈ వినాయక ఆలయం పితృదోష నివారణ క్షేత్రంగానూ ఖ్యాతిగాంచింది. ప్రతినెలా అమావాస్య నాడు, మహాలయ పక్షాల్లోనే కాదు... సాధారణ దినాల్లో సైతం ఎంతోమంది ఈ ఆలయం సమీపంలో ఉన్న చంద్రతీర్థం అనే కొలనులో స్నానం చేసి, పిండప్రదానాలు చేసి, తర్పణాలు వదిలి... శివపార్వతులను, గణపతిని దర్శించుకుంటారు. దీని వెనుక కూడా ఒక పౌరాణిక గాథ ఉంది. శ్రీరాముడు తన తండ్రి దశరథుడికి దేశంలోని పలుచోట్ల పితృకర్మలు జరిపి, పిండప్రదానాలు చేశాడట. కానీ దశరథుడికి ముక్తి లభించకపోవడంతో... శివుణ్ణి ప్రార్థించాడట. ఈ చంద్రతీర్థంలో స్నానం ఆచరించి, పితృతర్పణాలు ఆచరించాలని శివుడు ఆదేశించడంతో... శ్రీరాముడు ఆ విధంగా చేసి తండ్రికి ముక్తి కలిగించాడట. తిలల (నువ్వుల)తో తర్పణాలు వదిలే చోటు కాబట్టి దీనికి 'తిలతర్పణపురి' అనే పేరు వచ్చింది. ఇక్కడ ఆచరించే కర్మల ద్వారా పితృదేవతలు సంతృప్తులవుతారని, తమ వారసులు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీస్సులు అందజేస్తారనీ, భక్తిశ్రద్ధలతో నరముఖ గణపతిని ఆరాధిస్తే అన్ని సమస్యలు, జీవితంలోని ఆటంకాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. ప్రతినెలా సంకట హర చతుర్థి నాడు ఈ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ ఆలయం తమిళనాడులోని కుంభకోణానికి 37



## విలువైన కళ్ల కోసం చవకైన పరికరాలు



పిల్లలు, పెద్దలు కలిగి ఉండే వేర్వేరు కంటి సమస్యలకు వేర్వేరు నిర్ధారణా ప్రక్రియలుంటాయి. ఇందుకోసం వాడుకలో ఉన్న పరికరాలు ఖరీదైనవీ, పరీక్షలు ఖర్చుతో కూడుకున్నవీ అయినప్పుడు అందరూ వాటిని వినియోగించుకోలేకపోతూ ఉంటారు. ఫలితంగా కంటి సమస్యలను సకాలంలో కనిపెట్టలేక, సమస్య తీవ్రత పెరిగి కంటిచూపు క్షీణించే పరిస్థితిని ఎదుర్కొంటూ ఉంటారు. ఈ ఇబ్బందులను అధిగమించాలంటే తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో, సమస్యను కచ్చితంగా కనిపెట్టే పరికరాలు అందుబాటులోకి రావాలి. అలాంటి పరికరాలను ఆవిష్కరించిన శాస్త్రవేత్తలు వాటి గురించి ఇలా వివరిస్తున్నారు. తిరిగి సరిదిద్దలేనంతగా కంటిని దెబ్బతీసే సమస్య గ్లాకోమా! క్రమం తప్పకుండా పరీక్ష చేయించుకుంటూ, కంటి వైద్యుల కనుసన్నల్లో నడుచుకోవడం మినహా గ్లాకోమాను నియంత్రించే ఇతరత్రా మార్గాలే లేవు. అయితే తరచూ వైద్యులను కలవలేని వాళ్లు, పెద్దలు, దివ్యాంగులు, ఐసియుల్లో ఉన్నవాళ్లు క్రమం తప్పకుండా గ్లాకోమా పరీక్షలు చేయించుకోవడం సాధ్యపడదు. కానీ తాజాగా రూపొందిన ఓమ్ (ఆర్డర్ ఆఫ్ మ్యాగ్నిట్యూడ్) విఆర్ హెడ్‌సెట్, పరీక్షకు అనుకూలంగా ఉండడంతో పాటు, సులువుగా ఎక్కడికైనా తీసుకువెళ్లగలిగే సౌలభ్యాన్ని కూడా కలిగి ఉంది. పైగా కేవలం పది నిమిషాల వ్యవధిలో సమస్యను కచ్చితంగా అంచనా వేయగలుగుతుంది. ఈ పరీక్ష ఖర్చు కేవలం 50 రూపాయలే!


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్
బుధవారం
18 । సెప్టెంబర్ । 2024


# ఆమెకు పుస్తకాలే పిల్లలు






**ప్రొఫెసర్‌గా తరగతి గదిలో పాఠాలే కాదు... చక్కని రచనలతో గ్రంథకర్తగానూ పేరు గడించారు. పుస్తకాలే తన పిల్లలుగా... సాహిత్యమే తన లోకంగా జీవిస్తున్న డాక్టర్ కవితా భట్ కథ ఇది.**

"జీవితం ఎప్పుడూ మనం అనుకున్నట్టు సాగదు. ఎత్తుపల్లాలు... ఆటుపోట్లు... అన్నిటినీ తట్టుకొని ముందుకు సాగితేనే అనుకున్నది సాధించగలం. ఇది నాకు అనుభవం నేర్పిన పాఠం. ఉత్తరాఖండ్ తెహ్రీ గఢవాల్ జిల్లాలోని బౌన్సారా గ్రామం మాది. మా నాన్న బంకేలాల్ రతూరీ ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పని చేసేవారు. ఆయన జీతంతో ఇల్లు గడవడమే కష్టంగా ఉండేది. ఆర్థిక ఇబ్బందులకు తోడు కుటుంబ పరిస్థితులూ అంతంతమాత్రమే. సంతానంలో నేనే పెద్ద. మా కోసం నాన్న పడుతున్న ఆవేదన, ఆందోళన నాకు అర్థమయ్యేది. నేనూ ఆయన కష్టాన్ని పంచుకోగలిగితే బాగుండని చిన్నప్పుడు ఎన్నో సందర్భాల్లో అనుకునేదాన్ని. వీటి నుంచి గట్టెక్కాలంటే చదువు ఒక్కటే మార్గమని భావించాను. బీఎస్సీ పూర్తయిన తరువాత ఫిలాసఫీ, యోగా, ఇంగ్లీష్, సోషల్‌వర్క్ సబ్జెక్టుల్లో మొత్తం నాలుగు మాస్టర్స్ డిగ్రీలు సాధించాను. లక్ష్యం వైపు పయనించాలంటే బలమైన పునాదులు ఉండాలి కదా. అందుకే ఇవన్నీ చదివాను. అంతేకాదు... సామాజిక అంశాలపై మరింత లోతైన అవగాహన కోసం ఉమెన్ ఎంపవర్‌మెంట్ తదితర డిప్లమో కోర్సులతోపాటు పీహెచ్‌డీ కూడా చేశాను.

**కఠిన పరీక్షలకు నిలిచి...**

ఫిలాసఫీ, యోగా సబ్జెక్టుల్లో యూజీసీ-నెట్ పరీక్ష రాస్తే, అందులో అర్హత సాధించాను. 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలాసఫికల్ రీసెర్చ్' నుంచి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, జనరల్ రీసెర్చ్ ఫెలోషిప్. దాంతోపాటు యూజీసీ నుంచి పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ అందుకున్నాను. మా కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో... వేరొకరిపై ఆధారపడకుండా స్వశక్తితో ఎదిగిన ఒక మహిళగా నాలాంటివారికి ఆదర్శంగా నిలవాలనుకున్నాను. అందుకే ఎన్ని కఠిన పరీక్షలు ఎదురైనా తట్టుకొని చదువు కొనసాగించాను. ఆత్మస్థైర్యంతో అడుగులు వేసి ఇక్కడి వరకు రాగలిగాను. ప్రస్తుతం ఉత్తరాఖండ్ 'హేమవతీ నందన్ బహుగుణ గఢవాల్ సెంట్రల్ యూనివర్సిటీ' ఫిలాసఫీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నా.

**ఎన్నో రచనలు...**

ఒక పక్క విద్యా బోధన... మరోవైపు పుస్తక రచన చేస్తున్నా. సాహిత్య ప్రపంచంలో నాకంటూ కొన్ని పేజీలు ఉండాలనే తపన. ఇప్పటికి 27 పుస్తకాలు రాశాను. యోగిక్ స్టడీస్, సత్కర్మాస్, భారతీయ సాహిత్యం తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలు అందులో ఉన్నాయి. అయితే నాకు బాగా పేరు తెచ్చిన రచనలు 'గీతా దర్శన్', 'భారతీయ సాహిత్య మే జీవన్ మూల్య'. వీటికి ప్రతిష్ఠాత్మక సంస్థల నుంచి పురస్కారాలు, సత్కారాలు అందుకున్నాను. యూపీలోని 'పటేల్ ప్రతినిధి సభ' వారు 'శైల్‌పుత్రి' బిరుదుతో గౌరవించారు.



2019లో మధ్యప్రదేశ్ సాహిత్య అకాడమీ 'అఖిల్ భారతీయ ఆచార్య రామచంద్ర శుక్లా' పురస్కారంతో కలిపి ఇప్పటికి ముప్పైకి పైగా అవార్డులు అందుకున్నాను. ఇవి సాహిత్యం, సంస్కృతికి అందించిన సేవలకు నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను.

**అక్షరంపై ప్రేమతో...**

కొన్ని కారణాల వల్ల నేను తల్లిని కాలేకపోయాను. మాతృత్వపు మాధుర్యానికి నోచుకోనందుకు కొన్నాళ్లు బాధపడ్డాను. కానీ త్వరగానే దాని నుంచి కోలుకున్నాను. సాహిత్య లోకంలో విహరించడం ప్రారంభించాను. ఇప్పుడు నాకు పిల్లలు లేరన్న బాధ లేదు. ఎందుకంటే నా పుస్తకాలే నా పిల్లలు. నవ మాసాలు మోసి, బిడ్డను ప్రసవించడానికి ఎంత వేదన పడుతుందో... ఒక అంశాన్ని ఎంచుకొని, దానికి అక్షర రూపం ఇచ్చి, పుస్తకంగా బయటకు తేవడానికి నేనూ అంతగా శ్రమిస్తాను. రచనలో మునిగిపోతాను. అంతే ప్రేమతో ప్రతి పుస్తకానికీ రూపం ఇస్తాను. ఎవరైనా నా రచనలను ప్రశంసిస్తే... అది నా బిడ్డకు దక్కిన అభినందన. ఒక తల్లిగా సంతోషిస్తాను.

**సమాజం కోసం...**

బోధన, సాహిత్యంలో ఎంతగా మునిగినా... ఈ సమాజంలో ఒక వ్యక్తిగా నావంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నాను. పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నాను. వారానికి రెండు రోజులు దీనికి కేటాయించాను. అలాగే అణగారిన వర్గాల పిల్లలకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, అవసరమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నాను. మధ్యలో చదువు మానేసిన చిన్నారులను బడి బాట పట్టించేందుకు కృషి చేస్తున్నాను. ఎందుకంటే వారి జీవితాలను మార్చగలిగేది చదువు మాత్రమే. దానికి నన్నే ప్రత్యక్ష ఉదాహరణగా చూపిస్తూ, వారిలో స్ఫూర్తి నింపుతున్నాను."



## కొప్పున చందమామ

ఈ



**కా**లం భుజాల మీదుగా వెంట్రుకలు పడితే ఉక్కపోత కారణంగా చిరాకుగా అనిపిస్తుంటుంది. అందుకే చాలా వరకు కేశాలను కొప్పులా ముడేయడానికి ఇష్టపడతారు మగువలు. మరి ఆ కొప్పు ఎలాంటి అలంకరణ లేకుండా ఉంటే వేడుకలో డల్ అవుతారు. సింపుల్ అనిపిస్తూనే చూపరులను ఇట్టే ఆకట్టుకునేలా కొప్పుకు నాజూకైన అలంకరణలు ఎన్నో వచ్చాయి. వాటిలో మీరు మెచ్చే కొప్పుల ఆభరణాలు ఇవి.

పూల మొగ్గలు/ఆర్టిఫిషియల్ గజ్రా... కొప్పున మల్లె మొగ్గలను సింగారించడానికి ఇప్పుడు చాలా భిన్నమైన, సులువైన పద్ధతులున్నాయి. హెయిర్ పిన్‌కి మల్లెలు చుట్టి వాటిని కొప్పులో క్రాస్‌గా గుచ్చితే చాలు. ప్లాస్టిక్ పువ్వుల కొప్పు దండ(గజ్రా)లూ ఉన్నాయి.

హెయిర్ పిన్... కొప్పులో సింగారించడానికి దువ్వెన పళ్ల మాదిరి ఉండే క్లిప్స్ మార్కెట్లో లభిస్తున్నాయి. వీటిని కొప్పుకు ఓ వైపుగా లోపలికి గుచ్చితే చాలు. బయటకు కనిపించే పిన్ డిజైన్ ఇట్టే ఆకట్టుకుంటుంది.

హెయిర్ బ్రూచ్... పమిటకు సింగారించే బ్రూచ్ స్టైల్ కేశాలంకరణకూ వచ్చాయి. ఇది ఒక పువ్వులా ఉండి కొప్పు మధ్యన చందమామలా మెరిసిపోతుంటుంది. హెయిర్ స్టిక్ /బాబ్ పిన్స్... ముడి వేశాక కురులు విడకుండా ఉండటానికి స్టిక్స్ అవసరం పడుతుంటాయి. వీటికీ డిజైనర్ టచ్ ఉండటంతో కేశాలంకరణలో ముదువరసలో ఉన్నాయి. హెడ్ పీస్... తల మీదుగానే కాదు కొప్పును కింద నుంచి అలంకరించే ఆధునికపు కేశాలంకరణ క్లిప్స్ వచ్చాయి. ఇవి వెస్టర్న్ స్టైల్ కేశాలంకరణకు మరింత వన్నె తెస్తాయి.

## చికెన్ ఘీ రోస్ట్




**కావల్సినవి:** చికెన్ - ముప్పావు కేజీ, గిలకొట్టిన పెరుగు - ముప్పావు కప్పు, కారం - చెంచా, పసుపు - అరచెంచా, నిమ్మరసం - పెద్ద చెంచా, అల్లంవెల్లుల్లి ముద్ద - ఒకటిన్నర చెంచా, ఉప్పు - తగినంత.

మసాలాకోసం: ఎండుమిర్చి - ఆరు, మిరియాలు - అరచెంచా, మెంతులు - పావుచెంచా లవంగాలు - నాలుగు, జీలకర్ర, సోంపు - పావుచెంచా చొప్పున, ధనియాల పొడి - మూడు చెంచాలు, వెల్లుల్లి తరుగు - నాలుగు చెంచాలు, చింతపండు - ఉసిరికాయంత (వేడినీటిలో నానబెట్టుకోవాలి), బెల్లం తరుగు - రెండు చెంచాలు, నెయ్యి - అరకప్పు, ఉప్పు - తగినంత.

తయారీ: చికెన్ ముక్కల్ని శుభ్రం చేసి.. ఓ గిన్నెలోకి తీసుకోవాలి. అందులో పెరుగూ, కారం, పసుపూ, నిమ్మరసం, అల్లంవెల్లుల్లి ముద్దా, తగినంత ఉప్పు వేసి బాగా కలిపి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. ఇంతలో బాణలిని పొయ్యిమీద పెట్టి.. రెండు చెంచాల నెయ్యి వేయాలి. అది కరిగాక చింతపండూ, బెల్లం తరుగూ, ఉప్పూ తప్ప మసాలా కోసం పెట్టుకున్న పదార్థాలన్నింటినీ వేసి వేయించి తీసుకోవాలి. వేడి చల్లారాక నీళ్లు చల్లుకుంటూ ముద్దలా చేసుకోవాలి. బాణలిని మళ్లీ పొయ్యిమీద పెట్టి.. పెద్ద చెంచా నెయ్యి వేయాలి. అది కరిగాక చికెన్ ముక్కలు వేసి మూత పెట్టాలి. చికెన్ ఉడికిందనుకున్నాక ఇవతలకు తీసేయాలి. అదే బాణలిలో మిగిలిన నెయ్యి వేసి ముందుగా చేసుకున్న మసాలా వేయాలి. దాని పచ్చివాసన పోయాక.. బెల్లం తరుగూ, కొద్దిగా చింతపండురసం, కొంచెం ఉప్పూ, చికెన్ ముక్కలూ వేసి.. బాగా కలపాలి. ఐదారు నిమిషాలయ్యాక దింపేస్తే చాలు.

# జలుబుకు ఏ సూప్ మంచిదంటే!



**వా**తావరణంలో మార్పులు మన శరీరం మీద ప్రభావం చూపుతాయి. అవి, జలుబు, ఒళ్ళు నొప్పులతో కూడిన జ్వరం, దగ్గు రూపంలో బాధిస్తాయి. ఈ సమస్యల నుంచి ఉపశమనానికి, రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఇంట్లోనే ఈ జాగ్రత్తలు తీసుకోవాలి. జులుబు, జ్వరం, దగ్గు సమస్యల ఉపశమనానికి...

చికెన్ సూప్: ఉల్లికాడలు, ఉల్లిపాయలు, మిరియాల పొడి కలిపి తయారుచేసుకున్న చికెన్ సూప్ జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యలకు త్వరగా ఉపశమనం ఇస్తుంది.

మష్రూమ్/పాల కూర సూప్: శాకాహారులు పుట్టగొడుగులు, పాలకూరలతో సూప్‌లను తయారుచేసుకోవచ్చు. దీంట్లోనూ ఉల్లికాడలు, మిరియాలు, వెల్లుల్లి, జిలకర్ర కలిపి తయారుచేసుకొని సేవించాలి.

సూప్‌లు ఏ సమయంలోనైనా వేడి వేడిగా తీసుకుంటే రుచిగానూ ఉంటాయి. అనారోగ్యసమస్యల నుంచి సత్వర ఉపశమనం లభిస్తుంది.

**వ్యాధి నిరోధక శక్తి పెరగాలంటే...**

రోజూ ఉదయం అల్పాహారంతో పాటు ఒక గ్లాసు ఆరెంజ్ జ్యూస్ తీసుకోవాలి. దీంట్లో ఉండే 'సి' విటమిన్, యాంటీయాక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని పెంచుతాయి.

ఈ సీజన్‌లో నీటి కాలుష్యం ఎక్కువ. వడకట్టడం, మరిగించి చల్లార్చిన నీళ్లు తాగడం వంటి జాగ్రత్తలు తీసుకోకపోతే విరేచనాలు అవుతుంటాయి. ఈ సమస్య దరిచేరకుండా ఉండాలంటే పెరుగు, మజ్జిగ వంటి ద్రవాలు తీసుకుంటూ ఉండాలి.

వారానికి ఒకరోజు లేదా 15 రోజులకొకసారి ఉపవాసం ఉండాలి. అంటే పూర్తిగా ఆహారం తీసుకోకుండా కాదు. ఆ రోజు మొత్తం కూరగాయలు, పండ్లు, పళ్ల రసాలు, నీళ్ల మీదే ఉండాలి. వేరే ఇతర ఆహార పదార్థాలేవీ తీసుకోకూడదు. దీని వల్ల శరీరంలో మలినాలు తొలగి, జీర్ణవ్యవస్థ పనితీరు చురుకు అవుతుంది. శరీరానికి అవసరమయ్యే మంచి బ్యాక్టీరియా శాతం పెరిగి అనారోగ్యసమస్యలు దరిచేరవు.


ఆరెంజ్ జ్యూస్, దానిమ్మ జ్యూస్‌లు ఈ కాలం చాలా మంచివి.

ఈ కాలం మూత్రవ్యవస్థకు సంబంధించిన సమస్యలు, ఇన్ఫెక్షన్లు అధికంగా వస్తుంటాయి. అలాగే %--% ఊపిరితిత్తులు, ముక్కుకు సంబంధించినవి, మలబద్దకం సమస్యలకు అవకాశాలు ఎక్కువ. రోజులో 2-3 లీటర్లు శుభ్రమైన నీళ్లు సేవిస్తే యూరిన్ ఇన్ఫెక్షన్ల సమస్య ఉండదు. పీచు పదార్థాలు ఎక్కువ ఉండే పదార్థాలు తినడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే విరేచనం సాఫీగా అవుతుంది.

కాయగూరల్లో బీట్‌రూట్, క్యారెట్ వంటి సూప్‌లను ఎర్రకందిపప్పును ఉపయోగించి తయారుచేసుకోవాలి. ఇది సలాడ్‌లా తయారుచేసుకొని భోజనంలా కూడా తినవచ్చు. టొమాటో రసం, టొమాటో పప్పు.. టొమాటోతో కూడిన వంటకాలు ఎక్కువ తీసుకుంటే ఆరోగ్యకరం.

జీర్ణకోశం నుంచే రోగనిరోధక కణాలు పుడుతూ ఉంటాయి. అందుకని జీర్ణకోశాన్ని ఎంత జాగ్రత్తగా ఉంచుకుంటే ఈ కాలం అంత ఆరోగ్యంగా ఉంటాం అనే విషయాన్ని విస్మరించకూడదు.

# క్యాన్సర్లను తరిమికొట్టే దానిమ్మ!



**దా**నిమ్మ పండును క్రమం తప్పకుండా తినడం అంటే క్యాన్సర్‌ను దూరంగా తరిమికొట్టడమే. దానిమ్మలో ఉండే ప్యూనికలాజిన్ అనే అత్యంత శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఇందుకు కారణం. దానిమ్మలో విటమిన్ కె విటమిన్ బి5లతో పాటు విటమిన్ సి ఎక్కువ. ఫలితంగా దీన్ని తినడం వల్ల ప్రోస్టేట్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, కోలన్ క్యాన్సర్, లుకేమియా వంటి అనేక క్యాన్సర్లు నివారితమవుతాయి. క్యాన్సర్ నివారణ మాత్రమే కాకుండా దానిమ్మతో ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వాటిల్లో ఇవి కొన్ని...

?దానిమ్మలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫీనోల్స్, అనేక యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్నాయి. ఇవన్నీ మనకు శక్తిమంతమైన రోగనిరోధక శక్తిని సమకూరుస్తాయి.

?దానిమ్మలో పీచుపదార్థం సమ ృద్ధిగా ఉంటుంది. అది జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మలబద్దకం వంటి సమస్యలను దరిచేరనివ్వదు.

?డయాబెటిస్ రోగులకు ఎన్నో పండ్ల మీద ఆంక్షలుంటాయిగానీ.. దానిమ్మ విషయానికి వస్తే డయాబెటిస్ రోగులు దానిమ్మ తినాలంటూ డాక్టర్లే సూచిస్తారు.

?బరువు తగ్గించుకోవాలనుకున్నవారికి దానిమ్మ మంచి పండు. అది కొవ్వులను అదుపులో ఉంచి బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది.

?కొలెస్ట్రాల్‌ను నియంత్రణలో ఉంచుతుంది. రక్తప్రసరణను మెరుగుపరచడం ద్వారా ఇది ఇస్కిమిక్ కరోనరీ హార్ట్ డిసీజ్ వంటి గుండెజబ్బులను నివారిస్తుంది. గుండె సంబంధ సమస్యలతో బాధపడుతున్న వాళ్లు రోజూ ఒక గ్లాసు దానిమ్మరసం తీసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

-ఇది అధిక రక్తపోటు, అర్థరైటిస్, కీళ్లనొప్పులు, గుండెజబ్బులను నివారిస్తుంది.

-దానిమ్మ వల్ల చర్మానికి మంచి నిగారింపు వస్తుంది. చర్మకణాల ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. వయసు పెరిగేకొద్దీ కనపడే ముడతలు, మచ్చలు, గీతలను నివారిస్తుంది. అందుకే దానిమ్మపండు తినేవారు దీర్ఘకాలం యౌవనంతో కనిపిస్తారు.

-వాపు, మంట, ఎర్రబారడం వంటి ఇన్‌ఫ్లమేషన్ లక్షణాలను త్వరగా తగ్గిస్తుంది.



## 27 నుంచి రెండు షాపింగ్ పండుగలు

ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులకు మరో పది రోజుల్లో రెండు షాపింగ్ పండుగలు అందుబాటులోకి రానున్నాయి. రాబోయే పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని దేశీయ ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ "బిగ్ బిలియన్ డేస్", అంతర్జాతీయ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ "గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్" సెప్టెంబరు 27వ తేదీ నుంచి ప్రారంభించనున్నాయి. బిగ్ బిలియన్ డేస్: ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ 2024 సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 6వ తేదీ వరకు జరుగుతుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్, వీఐపీ సభ్యులకు ఒక రోజు ముందే అంటే 26వ తేదీ నుంచే ఇది అందుబాటులోకి వస్తుంది. ఇది బిగ్ బిలియన్ డేస్ 11వ ఎడిషన్ అని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈఓ కల్యాణ్ కృష్ణమూర్తి తెలిపారు. 20 పైగా నగరాల్లోని 2 లక్షల ఎస్‌కేయూల ద్వారా ఆర్డర్ ఇచ్చి న రోజునే వస్తువును కస్టమర్‌కు డెలివరీ చేయాలని ఫ్లిప్‌కార్ట్ భావిస్తోంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్, వీఐపీ లాయల్టీ ప్రోగ్రామ్ కస్టమర్లకు టాప్ బ్రాండ్లపై ప్రత్యేక డీల్స్ అందుబాటులో ఉంటాయి. అలాగే సాధారణ కస్టమర్లకు కూడా గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, అంతర్జాతీయ ఫ్యాషన్, సౌందర్య సాధనాల బ్రాండ్ల పై అత్యుత్తమ డీల్స్ అందు బాటులో ఉంటాయి. షాప్సీ ద్వారా తొలిసారి కొనుగోళ్లు చేసే వారికి వివిధ ఉత్పత్తులపై ప్రత్యేక పొదుపు అవకాశం ఉంటుంది. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్: 27వ తేదీ నుంచి అందరికీ అందుబాటులోకి రానున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ కూడా ప్రైమ్ సభ్యు లకు ఒక రోజు ముందుగానే అందుబాటులోకి వస్తుంది. కస్టమర్లకు గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 విస్తృత శ్రేణిలో ఉత్పత్తులు అందు బాటులో ఉంచుతుందని అమెజాన్ వైస్ ప్రెసిడెంట్ సౌరబ్ శ్రీ వాస్తవ చెప్పారు. పలు ఉత్పత్తులపై ఆకర్షణీయమైన డీల్స్ అందించడంతో పాటు వేగంగా డెలివరీ చేయనున్నట్టు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా

## బరోడా బీఎన్‌పీ పారిబాస్ మల్టీక్యాప్ ఫండ్ రెండు ప్రధాన మైలురాళ్ళు

### AUM 2,500 కోట్లను దాటడం, 21వ వార్షికోత్సవం

**ముంబై- నవభూమి:** 17సెప్టెంబర్ 2024: తన 21వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న బరోడా %BNP% పారిబాస్ మల్టీక్యాప్ ఫండ్, నిర్వహణలో ఉన్న 2500 కోట్ల ఆస్తులను దాటి మరో మైలురాయిని సాధించింది. లార్జ్, మిడ్ స్మాల్ క్యాప్ స్టాక్‌ల సమ్మేళనంతో కూడిన బ్యాలెన్స్‌డ్ పోర్ట్‌ఫోలియోకు పేరుగాంచిన ఈ ప్లాన్, షార్ట్ మిడ్ టర్మ్ వ్యవధిలో (వరుసగా ఒక సంవత్సరం మూడు సంవత్సరాలు) దాని బెంచ్‌మార్క్ ఇండెక్స్‌ను నిలకడగా అధిగమించింది. దాని ప్రారంభం నుండి, బరోడా %BNP% పారిబాస్ మల్టీక్యాప్ ఫండ్ బలమైన రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు ఒక చక్కని ఎంపిక. స్కీమ్ ప్రారంభించినప్పటి నుండి సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా నెలవారీ ?10,000 ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్ ఈరోజు వారి పెట్టుబడి ?1.58 కోట్లకు పైగా పెరగడాన్ని చూస్తారు. ఫండ్ యొక్క షార్ప్ రేషియో 1.11 గణనీయమైన రిస్క్-సర్దుబాటు చేసిన రాబడిని అందించగల సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తుంది, అయితే దాని బీటా ఒకటి కంటే తక్కువ ఈ రాబడి పరిమిత ప్రతికూల రిస్క్‌తో సాధించబడిందని సూచిస్తుంది. మ్యూచువల్ ఫండ్ యొక్క 'టుగెదర్ ఫర్ మోర్' బ్రాండ్ వాగ్దానం స్కీమ్ పనితీరులో ప్రతిబింబిస్తుంది. బరోడా పారిబాస్ మల్టీక్యాప్ ఫండ్ మల్టీ-క్యాప్ ఇండెక్స్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది, ఇది ఫండ్ మేనేజర్‌లకు మీడియా, టెక్స్‌టైల్స్ ఫారెస్ట్ మెటీరియల్స్‌తో సహా విస్తృత శ్రేణిలో పెట్టుబడి పెట్టే సౌలభ్యాన్ని అందిస్తుంది. ఈ విస్తృత వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియో గల ఫండ్ ప్రత్యేకమైన వృద్ధి అవకాశాలను పొందడంతో పాటు వివిధ ఆర్థిక చక్రాలలో నష్టాలను తగ్గిస్తుంది. 40-60 స్టాక్‌ల వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియోను నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ స్కీమ్ముుమును, విభిన్నతతో వృద్ధిని కోరుకునే పెట్టుబడిదారులకు, ఒకే ఫండ్ ద్వారా మార్కెట్ క్యాప్‌ల అంతటా ఎక్స్‌పోజర్‌ని కోరుకునే అనుభవం లేని పెట్టుబడిదారులకు భారతదేశ వృద్ధి కథనంలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారికి ప్రోగ్రామ్ సరైనది. ఫ్లాగ్‌షిప్ ఉత్పత్తికి ఫండ్ మేనేజర్‌గా మిస్టర్ చావ్లా ఈ స్కీమ్ముుమును నిర్వహిస్తారు.

## బరోడా బీఎన్‌పీ పారిబాస్ లార్జ్ - మిడ్ క్యాప్ ఫండ్4 ఏళ్ల వెల్త్ క్రియేషన్ సెలబ్రేట్

**న్యూఢిల్లీ- నవభూమి:** బరోడా BNP పారిబాస్ లార్జ్ – మిడ్ క్యాప్ ఫండ్ 4 సంవత్సరాల వెల్త్ క్రియేషన్మును సెలబ్రేట్ చేసుకుంటుంది

ముంబై, భారతదేశం – 14 సెప్టెంబర్ 2024: బరోడా %దీపీూ% పారిబాస్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఈ సెప్టెంబర్‌లో బరోడా %దీపీూ% పారిబాస్ లార్జ్ – మిడ్ క్యాప్ ఫండ్ 4వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. ప్రారంభం నుండి ఫండ్ దాని బెంచ్‌మార్క్‌ను అధిగమిస్తూ, పెట్టుబడిదారుల కోసం చురుగ్గా సంపదను వృద్ధి చేస్తోంది. స్కీమ్ ప్రారంభించినప్పటి నుండి నెలవారీ రూ. 10,000 విలువ ఆగస్టు 31, 2024 నాటికి రూ. 8.51 లక్షలకు చేరుకుంది.

స్కీమ్/బెంచ్‌మార్క్
1-సంవత్సరం రిటర్న్
3-సంవత్సరాల రిటర్న్
ప్రారంభించినప్పటి నుండి
బరోడా పారిబాస్ లార్జ్ మిడ్ క్యాప్ ఫండ్
49.78%
22.04%
29.84%
%BSE% 250 లార్జ్ మిడ్‌క్యాప్ మొత్తం రాబడి సూచిక
40.31%
18.16%
26.271%

4-సంవత్సరాల-పాత స్కీమ్ బెంచ్‌మార్క్ కంటే తక్కువ బీటాను కొనసాగిస్తూ దాని పీర్ గ్రూప్ కేటగిరీ సగటు కంటే ఎక్కువ రాబడిని అందించింది. దీనర్థం, బుల్లిష్ పీరియడ్‌లలో బెంచ్‌మార్క్‌ను అధిగమించేటప్పుడు ఈ స్కీమ్ మార్కెట్ తిరోగమన సమయంలో మెరుగైన ప్రతికూల రక్షణను అందించింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పెట్టుబడిదారులు గత సంవత్సరంలో 53.% ఫండ్ ప్రారంభించినప్పటి నుండి 32.04% రాబడిని చూశారు. ఈ పథకం వ్యూహాత్మకంగా లార్జ్ క్యాప్ మిడ్ క్యాప్ స్టాక్‌లలో కనీసం 35% చొప్పున పెట్టుబడి పెడుతుంది, మిగిలిన నిధులను నగదు స్మాల్-క్యాప్ ఈక్విటీలలో ఉంచడానికి అవకాశవాదంగా ఉపయోగించుకుంటున్నప్పుడు, స్థాపించబడిన అభివృద్ధి చెందుతున్న కంపెనీలకు సమతుల్య ఎక్స్‌పోజర్‌ను నిర్ధారిస్తుంది. బరోడా పారిబాస్ లార్జ్ – మిడ్ క్యాప్ ఫండ్ పెట్టుబడిదారులకు స్థాపించబడిన అభివృద్ధి చెందుతున్న కంపెనీలకు ఎక్స్‌పోజర్‌ను అందిస్తుంది, ఈ కంపెనీలు భవిష్యత్తులో లార్జ్ క్యాప్స్ లేదా నిర్దిష్ట సముచిత మార్కెట్‌లలో లీడర్‌లుగా మారగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. 2006 నుండి, దశలవారీగా మార్కెట్ కదలికను చూసిందిబీ కొన్నింటిలో లార్జ్ క్యాప్‌లు మంచి పనితీరు కనబరిచాయి మరికొన్నింటిలో మిడ్-క్యాప్‌లు రాణిస్తున్నాయి. 1 3-సంవత్సరాల కాలాల్లోని బెంచ్‌మార్క్‌తో పోలిస్తే ఫండ్ యొక్క అత్యుత్తమ పనితీరు ఆల్ఫాను రూపొందించడానికి స్టాక్ ఎంపిక కీలకమనే నమ్మకాన్ని బలపరుస్తుంది. బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లోని 250 సంస్థలు పరిశ్రమల మధ్య సమానంగా పంపిణీ చేయబడినందున, ఫండ్ మేనేజర్ ఆప్టిమైజ్ చేయబడిన రిస్క్-సర్దుబాటు చేసిన పోర్ట్‌ఫోలియోను సృష్టించవచ్చు. దాని వైవిధ్యం కారణంగా, వివిధ ఆర్థిక రంగాల చక్రాలకు ఫండ్ యొక్క ఎక్స్‌పోజర్‌ను సమతుల్యం చేయడంలో సహాయపడటంతో పాటు, పెట్టుబడిదారులకు బలమైన పెట్టుబడి పరిష్కారాన్ని అందిస్తుంది. 40%-%60 స్టాక్‌ల యొక్క విభిన్న పోర్ట్‌ఫోలియోను రూపొందించడానికి, ఫండ్ కంపెనీ స్టాక్ ఎంపిక కోసం బాటమ్-అప్ పద్ధతితో సెక్టార్‌ల కాల్‌ల కోసం టాప్-డౌన్ వ్యూహాన్ని మిళితం చేస్తుంది. పెట్టుబడి బృందం మిడ్-క్యాప్స్‌లో అధిక-వృద్ధి అధిక-సంభావ్య రాబడి అవకాశాలను లక్ష్యంగా చేసుకుంటుంది ఇది లార్జ్ క్యాప్స్‌లో సరసమైన ధరలలో అధిక-నాణ్యత స్టాక్‌లపై దృష్టి పెడుతుంది. దాని నాల్గవ సంవత్సరం వేడుకలో, బరోడా పారిబాస్ లార్జ్ -మిడ్ క్యాప్ ఫండ్ "టుగెదర్ ఫర్ మోర్" అనే బ్రాండ్ వాగ్దానాన్ని గౌరవిస్తోంది. స్థిరమైన రాబడులు అత్యాధునిక పెట్టుబడి వ్యూహాలను అందించాలనే ఈ నిబద్ధత, సంపద సృష్టికి చక్కటి విధానం కోసం వెతుకుతున్న పెట్టుబడిదారులకు ఫండ్ హౌస్‌ను అగ్ర ఎంపికగా మార్చింది.

## గత సంవత్సరం 98% మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారు - గోద్రెజ్ ఆగ్రోవెట్




**న్యూఢిల్లీ- నవభూమి:** 2024: మిరప పంటల కోసం 98% మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57% మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. "మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియా ను పిచికారీ చేస్తే తామర పురుగు ( త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది, రైతులు గ్రాసియాను ముందుగానే ఉపయోగించడంలో విలువను కనుగొంటున్నట్లు పరిశోధనలు స్పష్టంగా చూపిస్తున్నాయి. అదనంగా, మేము సర్వే చేసిన రైతులలో 71% మంది గత సంవత్సరం 2 సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ వారి గ్రాసియా ను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన గో-టు-బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుంది" అని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు. గ్రాసియా యొక్క ప్రయోజనాలు కీటకాల నియంత్రణకు మించి విస్తరించింది. ఇది మొత్తం పంట ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అధిక కాపు నాణ్యమైన దిగుబడి పొందటానికి ఉపయోగపడుతుంది. గ్రాసియా యొక్క వేగవంతమైన చర్య చీడ పీడలు త్వరగా నియంత్రించటం తో పాటు నాణ్యమైన మిరప దిగుబడికి దోహదం చేస్తుంది. మిరప పంటలకు పెద్ద ముప్పుగా ఉన్న తామర పురుగు ( త్రిప్స్) లెపిడోప్టెరాన్ కీటకాలను నియంత్రించడంలో గ్రాసియా ప్రభావం ప్రత్యేకంగా చెప్పుకోదగినది. మిరప 15-25 రోజుల దశలో గ్రాసియాను వినియోగించటం వలన తామర పురుగు సంతతిని నిరోధించి దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది. అంతేకాకుండా, గ్రాసియాను మిరప నారు దశలో ఉపయోగించడం వల్ల ఆరోగ్యకరమైన నారు లభిస్తుంది, తద్వారా పంట నిర్వహణ మరింత సమర్థవంతంగా రైతులకు ఆర్థికంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

గోద్రెజ్ అగ్రోవెట్ సీఈఓ రాజవేలు ఎన్ కె మాట్లాడుతూ , "గ్రాసియా యొక్క ట్రాన్స్‌లామినార్ చర్య ఆకు నమిలే రసం పీల్చే పురుగులు రెండింటినీ సమర్థవంతంగా నియంత్రిస్తుంది, ఆకుల కింద దాక్కున్న వాటిని కూడా ఇది నిరోధిస్తుంది. ఈ సమగ్ర రక్షణ మిరప మొక్కలు వాటి అభివృద్ధి దశల్లో ఆరోగ్యంగా ఉండేలా చూస్తుంది.

అందువల్ల సరైన ఫలితాల కోసం, మేము ఎకరానికి 160 మిల్లీ లీటర్ల గ్రాసియాని 2 సార్లు వినియోగించటం కోసం సిఫార్సు చేస్తున్నాము - మొదట 15-25 రోజుల లోపు తర్వాత 10 రోజుల వ్యవధిలో రెండవ సారి వినియోగించమని సిఫార్సు చేస్తున్నాము" అని అన్నారు. మిరప సీజన్ సమీపిస్తున్న వేళ, చీడ పీడలు లేని మిరపకాయలు, మెరుగైన పంట ఆరోగ్యం త్రిప్స్ ను సమర్థవంతంగా నియంత్రించటం కోసం

## భారతదేశ ఆర్థిక వృద్ధిపై ఎగుమతులు ఎలాంటి ప్రభావం చూపుతాయి?

**న్యూఢిల్లీ- నవభూమి:** భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఎగుమతులు చాలా ముఖ్యమైనవి, ఇవి సుస్థిరమైన అభివృద్ధి, ఉపాధి కల్పన విదేశీ మారక ద్రవ్య సేకరణకు ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, భారతదేశం యొక్క ఎగుమతి రంగం ప్రపంచ మార్కెట్‌లో దేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎగుమతుల యొక్క ప్రాముఖ్యత %+ఖూ%, మౌలిక సదుపాయాల పెరుగుదల ఉద్యోగ కల్పనపై వాటి ప్రభావం ద్వారా నొక్కి చెప్పబడింది. ఈ కథనం భారతదేశం యొక్క ఆర్థిక వృద్ధికి ఎగుమతుల యొక్క విభిన్న ప్రయోజనాలను పరిశీలిస్తుంది, ఇటీవలి డేటా మద్దతుతో భారతదేశ వృద్ధి ప్రయాణంలో పెట్టుబడి పెట్టడం ఎందుకు తెలివైన నిర్ణయం అని హైలైట్ చేస్తుంది.

**1. ఎగుమతులు: భారతదేశ వృద్ధికి ఆర్థిక వెన్నెముక**

భారతదేశం వంటి త్వరగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, ఎగుమతులు వృద్ధికి కీలకమైన అంశంగా మారాయి. 1991 నుండి, ఆర్థిక సరళీకరణ జరిగినప్పటి నుండి, భారతదేశ ఎగుమతి మార్కెట్ గణనీయంగా పెరిగింది. భారతదేశ ఎగుమతులు 13లో %వి%292 బిలియన్ల నుండి %ఖీ%23లో రికార్డు స్థాయిలో 447.46 బిలియన్లకు పెరిగాయి.

ఈ ఎగుమతి పెరుగుదల ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్, టెక్స్‌టైల్స్ కెమికల్స్ వంటి రంగాలలో భారతదేశ ఉనికిని బలోపేతం చేసింది. ముఖ్యంగా, %ఙు% సేవల రంగం మాత్రమే %ఖీ%23లో దాదాపు %వి%194 బిలియన్లను సంపాదించి, భారతదేశాన్ని ప్రపంచ ఐటీ పవర్‌హౌస్‌గా నిలిపింది. ఈ రంగాల విజయం పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్న అపారమైన అభివృద్ధి సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది, ప్రత్యేకించి భారతదేశం గ్లోబల్ మార్కెట్లలో తన పరిధిని విస్తరింపజేస్తూ, ఆవిష్కరణలను కొనసాగిస్తోంది.

**2. మౌలిక సదుపాయాల వృద్ధి ఎగుమతి విస్తరణ**

ఎగుమతి వృద్ధి భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. పెరుగుతున్న ఎగుమతుల పరిమాణాన్ని నిర్వహించడానికి, భారతదేశం లాజిస్టిక్స్ రవాణా నెట్‌వర్క్‌లలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. సాగర్‌మాల ప్రాజెక్ట్ భారతీయ ఓడరేవులను ఆధునీకరించడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం లాజిస్టిక్స్ ఖర్చులను 2025 నాటికి ఏటా 35,000-40,000 కోట్లు తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అదేవిధంగా, వాణిజ్యాన్ని మరింత ప్రోత్సహించడానికి, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్ 2020 2025 మధ్య ?111 లక్షల బిలియన్ల అంచనా వ్యయంతో రోడ్లు, రైలు ఓడరేవు సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమాలు ఎగుమతి సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా మెరుగైన కనెక్టివిటీని సృష్టించడం ప్రాంతీయ అభివృద్ధిని నడపడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థలను ఉత్తేజపరుస్తాయి. సంభావ్య పెట్టుబడిదారుల కోసం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఈ నిరంతర మెరుగుదల వృద్ధికి స్థిరమైన వాతావరణాన్ని సూచిస్తుంది, ఇది భారతదేశం యొక్క విస్తరిస్తున్న పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించడానికి ఇది సరైన సమయం.

**3. ఎగుమతి ఆధారిత రంగాల ద్వారా ఉపాధి కల్పన**

భారతదేశ ఎగుమతి రంగం ఉపాధికి గణనీయంగా దోహదపడుతుంది. కేవలం తయారు చేసిన ఉత్పత్తుల ఎగుమతులు 22లో 418 బిలియన్లను తెచ్చిపెట్టాయి ఇంజనీరింగ్ వస్తువులు, ఆటోలు వస్త్రాలు వంటి రంగాలలో మిలియన్ల మందికి ఉపాధిని కల్పించాయి. 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం, భారతదేశ అధికారిక ఉపాధిలో దాదాపు 20% ఎగుమతి ఆధారిత రంగాలు. జౌళి దుస్తులు వంటి కార్మిక-ఇంటెన్సివ్ పరిశ్రమలు లక్షలాది జీవనోపాధికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మద్దతునిస్తున్నాయి.

అదనంగా, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్ ఆటోలు వంటి వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా, ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ పథకం తయారీ రంగంలో ఉపాధిని పెంచింది. ఇది భారతదేశ ఆర్థిక స్థిరత్వానికి దోహదప డటమే కాకుండా సోషల్ మొబిలిటీని కూడా పెంచుతుంది. ఉపాధి కల్పన ఎగుమతి వృద్ధి మధ్య ఉన్న దృఢమైన సంబంధం పెట్టుబడిదారులకు భారతదేశ పరిశ్రమల స్కేలబిలిటీ పెట్టుబడిపై సంభావ్య రాబడిని గుర్తు చేస్తుంది.

**4. విదేశీ మారక ద్రవ్య నిల్వలను వృద్ధి చెందించడం**

విదేశీ మారక నిల్వల నిర్మాణం ఎగుమతుల యొక్క అత్యంత ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి. ఎగుమతుల ద్వారా బాగా పెరిగిన భారతదేశ విదేశీ మారక నిల్వలు జూన్ 2023 నాటికి దాదాపు %వి%600 బిలియన్ల వద్ద ఉన్నాయి, ఎగుమతి కార్యకలాపాల ద్వారా గణనీయంగా పెరిగింది. ఈ నిల్వలు అధిక ఆర్థిక సుస్థిరతను అందిస్తాయి, ఈ నిల్వల కారణంగా, ఆర్థిక వ్యవస్థ మరింత స్థిరంగా ఉంది, ప్రభుత్వం దిగుమతులను నియంత్రించడానికి, భారత రూపాయి విలువను నిర్వహించడానికి అవసరమైన విదేశీ చెల్లింపులకు నిధులు సమకూర్చడానికి వీలు కల్పిస్తుంది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారతదేశం యొక్క స్థితిస్థాపకతకు నిదర్శనంగా, బలమైన విదేశీ మారక నిల్వలు ఉన్న దేశం ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొనేందుకు మెరుగైన స్థానంలో ఉంది. ఈ సుస్థిరత ద్వారా ప్రత్యేకించి సేవలు ఫార్మాస్యూటికల్స్ వంటి ఎగుమతులతో ముడిపడి ఉన్న పరిశ్రమలలో పెట్టుబడిదారులకు దీర్ఘకాలిక పెట్టుబడులకు సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుంది.

**5. వైవిధ్యభరితమైన ఎగుమతి మార్కెట్లు**

భారతదేశం తన ఎగుమతి మార్కెట్లను వ్యూహాత్మకంగా వైవిధ్యపరిచడం వలన, యూరోపియన్ యూనియన్ వంటి సాంప్రదాయ భాగస్వాములపై ఆధారపడటాన్ని తగ్గించింది.

## 70కి వచ్చి.. 165లో నిలిచి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ బంపర్ హిట్




**న్యూఢిల్లీ- నవభూమి:** ఐపీవో బిడ్డింగ్‌లో సంచలనం సృష్టించిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బీహెచ్‌ఎఫ్‌ఎల్).. స్టాక్ మార్కెట్ల ఎంట్రీలోనూ రికార్డుల్ని నెలకొల్పింది. సోమవారం కంపెనీ షేర్ల కోసం మదుపరులు ఎగబడిపోయారు. దీంతో ఇష్యూ ధరపై 114.28 శాతం ఎగిసి లిస్టింగ్ జరిగింది. రూ.70 ధరతో వచ్చి రూ.150 వద్ద నమోదైంది. ఇన్వెస్టర్ల నుంచి ఈ ఆదరణ అలాగే కొనసాగడంతో అప్పర్ సర్క్యూట్ లిమిట్‌ను తాకింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో 135.70 శాతం పుంజుకొని 164.99 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లోనూ 135.71 శాతం ఎగబాకి రూ.165 వద్ద నిలిచింది.

**ఎం-క్యాప్ హై జంప్**

దేశీయ స్టాక్ మార్కెట్లలో బ్రహ్మాండంగా లిస్టింగైన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ మార్కెట్ విలువ భారీ ఎత్తున పెరిగింది. రూ.1,37,406.09 కోట్లకు చేరింది. కంపెనీ షేర్లకు మదుపరులు బ్రహ్మరథం పట్టడంతో విలువ ఇష్యూ ధరపై 136 శాతం పుంజుకున్నది. ఇక ఒక్కో షేర్ ధర రూ.66-70 శ్రేణితో రూ.6,560 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు వచ్చిన కంపెనీ.. ఏకంగా 63.60 రెట్లు అధికంగా బిడ్లను అందుకున్న విషయం తెలిసిందే. వీటి విలువ రూ.3.23 లక్షల కోట్లపైనే కావడం గమనార్హం. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే ఓ పబ్లిక్ ఇష్యూకు ఈ స్థాయిలో బిడ్డింగ్ రావడం ఇదే తొలిసారైంది.

**ఆల్‌టైమ్ హైకి సెన్సెక్స్**

బీఎస్ఈ సూచీ సెన్సెక్స్ ఆల్‌టైమ్ హైలో ముగిసింది. సోమవారం 97.84 పాయింట్లు లేదా 0.12 శాతం పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 82,988.78 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 83,184.34 పాయింట్లను తాకింది. దీంతో నూతన ఇంట్రా-డే హై నమోదైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 27.25 పాయింట్లు లేదా 0.11 శాతం అందుకుని 25,383.75 వద్ద ఉన్నది. ఆల్‌టైమ్ హైకి కేవలం 5 పాయింట్ల దూరంలో ఆగింది. అయినప్పటికీ ఇంట్రా-డేలో గతంలో ఎప్పుడూ లేనట్టుగా 25,445.70 స్థాయిని తాకింది. రంగాలవారీగా చూస్తే.. యుటిలిటీస్, పవర్, మెటల్, క్యాపిటల్ గూడ్స్, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ షేర్లు పెరిగాయి. ఎన్టీపీసీ షేర్ విలువ అత్యధికంగా 2.44 శాతం ఎగిసింది. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, నెస్లే, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్ షేర్లూ పరుగులు పెట్టాయి. బజాజ్ ఫైనాన్స్ షేర్ విలువ మాత్రం 3 శాతానికిపైగా క్షీణించింది.

టాప్-10 హౌసింగ్ ఫైనాన్స్‌ల్లో (రూ.కోట్లలో)

| సంస్థ | మార్కెట్ విలువ |
|---|---|
| బజాజ్ హెచ్‌ఎఫ్‌ఎల్ | 1,37,406.09 |
| హడ్కో | 49,476.96 |
| ఎల్ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్ | 37,434.54 |
| పీఎన్‌బీ హెచ్‌ఎఫ్‌ఎల్ | 27,581.41 |
| ఆధార్ హెచ్‌ఎఫ్‌ఎల్ | 20,045.16 |
| ఆప్టస్ వాల్యూ | 16,598.17 |
| ఆవాస్ ఫైనాన్షియర్స్ | 14,278.33 |
| కెన్ ఫిన్ హోమ్స్ | 11,983.87 |
| సమ్మాన్ క్యాపిటల్ | 11,773.23 |
| హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ | 10,602.99 |

## బజాజ్ హౌసింగ్ అదరహో.. రెండో రోజూ అప్పర్ సర్క్యూట్..!




**న్యూఢిల్లీ- నవభూమి:** కొత్తగా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టయిన బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ షేర్లు వరుసగా రెండో రోజు మంగళవారం మరో రికార్డు నమోదు చేశాయి. మంగళవారం బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ షేర్ 10 శాతం వృద్ధితో అప్పర్ సర్క్యూట్ లిమిట్‌ను తాకింది. బీఎస్ఈలో సంస్థ షేర్ 10 శాతం పుంజుకుని రూ.181.48, ఎన్ఎస్ఈలో 10 శాతం వృద్ధితో రూ.181.50 వద్ద ఒక రోజు గరిష్ట పరిమితిని దాటేసింది. దీంతో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.13,733.12 కోట్లు పెరిగి రూ.1,51,139.21 కోట్లకు చేరుకున్నది. స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కోసం ఇష్యూ ధర రూ.70 నుంచి బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ షేర్ విలువ 159.28 శాతం వృద్ధి చెందింది. తద్వారా హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల్లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ మొదటి స్థానంలో నిలిచింది. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ రూ.49,056.56 కోట్లతో రెండో స్థానంలోకి చేరింది.


ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ ఎం-క్యాప్ రూ.37,239.27 కోట్లతో మూడో స్థానానికి, పీఎన్బీ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ రూ. 27,333.34 కోట్లతో నాలుగో స్థానానికి, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ రూ.19,531.62 కోట్లతో ఐదో స్థానానికి చేరుకున్నాయి. అప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్ ఎం-క్యాప్ రూ.16,638.12 కోట్లు, ఆవాస్ ఫైనాన్సియర్స్ రూ. 14,461.15 కోట్లతో, సమ్మాన్ క్యాపిటల్ రూ.11,816.40 కోట్లతో, క్యాన్ ఫిన్ హోమ్స్ రూ. 11,717.56 కోట్లతో, హోం ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ రూ.10,419.52 కోట్లతో తర్వాతీ స్థానాలకు చేరుకున్నాయి. సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ స్టాక్స్ లిస్టయ్యాయి. లిస్టయిన తొలి రోజే ఇష్యూ ధర 70పై భారీ ప్రీమియంతో అంటే దాదాపు 136 శాతం వృద్ధితో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ షేర్ స్థిర పడింది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లోనూ సంస్థ షేర్ రూ.150లకు చేరుకున్నది. ఇష్యూ ధర నుంచి 114.28 శాతం వృద్ధి చెందింది. బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ రూ.6,560 కోట్లతో ఐపీఓకు వెళ్లింది. ఈ నెల 11తో ముగిసిన ఐపీఓలో సంస్థ షేర్ 63.60 రెట్లు సబ్ స్క్రైబ్ అయ్యింది.

## అప్రమత్తంగా వ్యవహరిస్తున్న ఇన్వెస్టర్లు.. స్వల్ప లాభాల్లో ముగిసిన మార్కెట్లు..



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండోరోజు సెన్సెక్స్ జీవితకాల గరిష్ఠానికి చేరుకున్నది. వాస్తవానికి యూఎస్ ఫెడ్ కీలకమైన వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందన్న అంచనాల మధ్య మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లు లాభాల్లో మొదలై.. కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత మళ్లీ కొలుకున్నాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్ తొలిసారిగా పాయింట్ల వద్ద 83,152.41 తొలిసారిగా ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. ఇంట్రాడేలో 82,866.68 పాయింట్లకు తగ్గింది. చివరకు 90.88 పాయింట్ల లాభంతో 83,079.66 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 34.80 పాయింట్ల లాభంతో 25,418.55 వద్ద స్థిరపడింది. లిస్టెడ్ కంపెనీల్లో 1,713 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 2,236 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, భారతీ ఎయిర్‌టెల్, ఎన్‌టీపీసీ, ఎంఅండ్ఎం, లార్సెన్, కోటక్ మహీంద్రా, బ్రిటానియా, సిప్లా, ఓఎన్‌జీసీ, టాటా కంపెనీ లాభాల్లో ముగిశాయి. టాటా మోటార్స్, ఐచర్ మోటార్స్ అదానీ పోర్ట్స్, కోల్ ఇండియా, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పేయింట్స్, బీపీసీఎల్, ఐటీసీ నష్టాల్లో ముగిశాయి. సెక్టోరల్ ఇండెక్స్‌లో నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.5శాతం, నిఫ్టీ ఆటో 0.3శాతం పెరిగాయి. మీడియా, పీఎస్‌యూ, మెటల్ నష్టాల్లోకి జారుకున్నాయి.

## మహీంద్రా తేలికపాటి వాణిజ్య వాహనాలు




**న్యూఢిల్లీ- నవభూమి:** మహీంద్రా అండ్ మహీంద్రా తాజాగా లైట్ కమర్షియల్ సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. 2-3.5 టన్నుల లోపు సామర్థ్యం కలిగిన 'వీరో' లైట్ కమర్షియల్ వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ వాహనాలు రూ.7.99 లక్షల నుంచి రూ.9.56 లక్షల ధరల శ్రేణిలో లభించనున్నాయి. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా మహీంద్రా అండ్ మహీంద్రా ప్రెసిడెంట్ ఆటోమోటివ్ డివిజన్ విజయ్ నక్రా మాట్లాడుతూ..దేశంలో అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న ఎల్‌సీవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ కొత్త వెర్షన్ మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇందుకోసం రూ.900 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్లు చెప్పారు. డీజిల్, సీఎన్‌జీ ఇంజిన్‌తో తయారైన ఈ వాహనాలతోపాటు భవిష్యత్తులో ఈవీని కూడా విడుదల చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. రెండు రకాల్లో లభించనున్న ఈ మాడల్ లీటర్ డీజిల్‌కు 18.4 కిలోమీటర్లు, కిలో సీఎన్‌జీకి 19.2 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. ఈ ఎల్‌సీవీలో ఎయిర్‌బ్యాగ్ ఆప్షన్ కూడా ఉన్నదని, ఇందుకోసం రూ.15 వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 10.25 అంగుళాల టచ్‌స్క్రీన్, రివర్స్ పార్కింగ్ కెమెరా వంటి ఫీచర్స్ ఉన్నాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్
బుధవారం
18 । సెప్టెంబర్ । 2024



## వందే భారత్ రైలు ప్రారంభిస్తుండగా..బీజేపీ ఎమ్మెల్యేకు తప్పిన ప్రమాదం



**ఇటావా: నవభూమి** :ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం ఇటావా బీజేపీ ఎమ్మెల్యే సరితా బదౌరియాకు రైలు ప్రమాదం తప్పింది. ఆగ్రా- వారణాసి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించే కార్యక్రమంలో ప్రమాదవశాత్తూ ఆమె రైలు పట్టాలపై పడిపోయారు. అప్రమత్తమైన అధికారులు, పోలీసులు హుటాహుటిన ఎమ్మెల్యేను కాపాడి ఆస్పత్రికి తరలించారు. ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం రోజున మరో ఆరు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. అహ్మదాబాద్- భుజ్ మధ్య తిరిగే నమో భారత్ రైలు ఆయన ప్రత్యక్షంగా ప్రారంభించగా మిగతా రైళ్లను వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. అయితే ఆగ్రా- వారణాసి మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభించే కార్యక్రమానికి ఇటావా ఎమ్మెల్యే సరితా బదౌరియా ముఖ్య అతిథిగా వెళ్లారు. సాయంత్రం 6గంటల సమయంలో రైలు ఇటావా స్టేషన్‌కు చేరుకుంది. అయితే అది బయలుదేరే సమయంలో జెండా ఊపేందుకు ఎమ్మెల్యే బదౌరియా సిద్ధమయ్యారు.

## అక్టోబర్‌లో టీవీకే మహానాడు



**చెన్నై: నవభూమి:**సినీనటుడు విజయ్ నాయకత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే) తొలి మహానాడు అక్టోబర్ మూడో వారంలో నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈ నెల 23న విక్రవాండిలో ఈ మహానాడును నిర్వహించేందుకు పోలీసుల అనుమతి లభించినప్పటికీ ఆ మహానాడు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చేపట్టలేదు. దీంతో మహానాడు తేదీని విజయ్ వాయిదా వేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఫిబ్రవరిలో తమిళగ వెట్రి కళగం పేరుతో అట్టహాసంగా రాజకీయ పార్టీని ప్రారంభించి రాజకీయ ప్రవేశం చేసిన విజయ్ ఆగస్టు 22న పార్టీ పతాకాన్ని కూడా పరిచయం చేశారు. పార్టీ తొలిమహానాడులో పార్టీ సిద్ధాంతాలను వివరిస్తానని కూడా ప్రకటించారు. విజయ్ పార్టీని ప్రారంభించినప్పటి నుండి కడలూరుకు చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు చంద్రశేఖర్‌సూచనలు స్వీకరిస్తున్నట్లు తెలుస్తోంది.ఆ జ్యోతిష్యుడి సూచన మేరకే ఆగస్టు 22న పార్టీ పతాకాన్ని విడుదల చేశారు. పార్టీ తొలి మహానాడును మదురై, తిరుచ్చి, కోయంబత్తూరు ఏదో ఒక నగరంలో అట్టహాసంగా నిర్వహించాలని ఆయన నిర్ణయించారు. చివరకు విల్లుపురం జిల్లా విక్రవాండి సమీపంలో ఉన్న వి. సాలై అనే ప్రాంతం వద్ద వందెకరాల ఖాళీ స్థలంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ ప్రకటించి పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేసారు.. పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానలివ్వటం, చివరకు ఈ నెల 23న మహానాడు జరిపేందుకు పోలీసులు అనుమతివ్వటం కూడా చకచకా జరిగాయి.ఇక మహానాడు నిర్వహణకు భారీ ఏర్పాట్లు ప్రారంభమవుతాయని అందరూ అనుకున్నారు. పోలీసులు అనుమతిచ్చిన రోజున పార్టీ ప్రముఖులు మహానాడు స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత ఆ ప్రాంతంలో మహానాడు ఏర్పాట్లు ఏవీ జరుగలేదు. ఇదిలా ఉండగా విజయ్ నిర్దేశిత తేదీలోనే పార్టీ మహానాడును అట్టహాసంగా జరుపుతారని భావిస్తున్న ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు మహానాడుకు తరలిరండి అంటూ గోడలపై పెయింటింగ్‌లు, ప్రదాన కూడళ్ల వద్ద బ్యానర్లు, కటౌట్లు కట్టే పనులను ప్రారంభించారు.

అన్ని చోట్లా పోస్టర్లు, గోడలపై, బ్యానర్లు, కటౌట్లపై మహానాడు జరిగే తేదీ మినహా తక్కిన వివరాలన్నీ ఉన్నాయి. విజయ్ తేదీని అధికారికంగా ప్రకటిస్తే పోస్టర్లు, బ్యానర్లపై వెనువెంటనే ఆ వివరాలను రాసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారు. ఈ పరిస్థితులలో పార్టీ మహానాడును అక్టోబర్ మూడో వారానికి వాయి దా వేశారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే విజయ్ నుంచి మాత్రం ఎలాంటి అధికారికా ప్రకటన రాకపోవడంతో ఆయన అభిమానులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.

## 'నిఫా'తో యువకుడి మృతి.. కేరళ వైద్యుల కీలక సూచనలు



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రకృతి అందాలకు కేరాఫ్ అయిన కేరళలో నిఫా వైరస్ విజృంభిస్తోంది. నిత్యం పర్యాటకులతో కళకళలాడే కేరళను ఇప్పుడు నిఫా వైరస్ భయపెడుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. వైరస్ కట్టడికి చర్యలు చేపట్టారు. నిఫా వైరస్ కేరళ వాసుల్లో కలకలం రేపింది. ఏకంగా వైరస్‌తో ఓ యువకుడు మరణించాడు. బాధితుడి వయసు కూడా 24 ఏళ్లు మాత్రమే కావడం తీవ్ర విషాదం నెలకొంది. ఈ మేరకు కేరళ వైద్యశాఖ మంత్రి వీణా జార్జ్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మళప్పురంకు చెందిన యువకుడు బెంగళూరులో చదువుకుంటున్నాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మళప్పురంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎన్‌సెఫిలైటిస్‌తో బాధపడుతూ ఆస్పత్రిలో అనుమానంతో వైద్యాధికారులు నమూనాలు సేకరించారు. ల్యాబ్‌కు పంపించగా.. పరీక్షించిన వైద్యులు ఆ యువకుడికి నిఫా లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. అయితే మధుమేహ ముప్పున్నట్లే.. పూర్తిస్థాయిలో పరీక్షల కోసం పుణె ల్యాబ్‌కు శ్యాంపిల్స్ పంపించారు. ఆ యువకుడు ఈ నెల 4న అనారోగ్యం పాలవ్వగా.. ఐదు రోజుల తరువాత చికిత్స పొందుతూ చనిపోయినట్లు మళప్పురం టౌన్ వైద్యాధికారి రేణుక తెలిపారు. దీంతో వెంటనే కేరళ వైద్యశాఖ అప్రమతమై అత్యవసర భేటీ అయింది. 16 కమిటీలను ఏర్పాటు చేసి వైరస్ కట్టడికి చర్యలు చేపట్టింది. అయితే.. చనిపోయిన యువకుడు వ్యాధి సోడానికి ముందు తన స్నేహితులతో కలిసి తిరిగినట్లు అధికారులు గుర్తించారు. 151 మందిని అతను కలిసినట్లు నిర్ధారించారు. అంతేకాదు.. వైద్య కోసం నాలుగు ఆస్పత్రులు కూడా తిరిగినట్లు గుర్తించారు. దాంతో ఇప్పుడు వైద్యశాఖ మరింత అప్రమత్తమైంది. వైరస్ కట్టడికి తీసుకునే చర్యల్లో భాగంగా.. వ్యాధి నిర్ధారణకు ముందు అతను కలిసిన వారిని గుర్తిస్తున్నారు.ఇప్పటికే వారిని గుర్తించగా.. చాలా మందిని ఐసోలేషన్‌లో పెట్టారు. అయితే.. వారిలోనూ ఓ ఐదుగురికి నిఫా లక్షణాలు కనిపించినట్లు వైద్యులు తెలిపారు. వారి నమూనాలను నిర్ధారణ కోసం ల్యాబ్‌కు శ్యాంపిల్స్ పంపినట్లు చెప్పారు. ఇప్పటికైనా పరిస్థితి అదుపులోనే ఉందని.. ఖంగారు పడాల్సిన అవసరం లేదని మంత్రి చెప్పారు. అయితే.. జూలై నెలలో అదే నిఫాతో 14 ఏళ్ల బాలుడు చనిపోయాడు. 2018లో డజనుకు పైగా మంది మరణించారు. 2001 నుంచి ఇప్పటివరకు దేశంలో 100కి పైగా నిఫా కేసులు నమోదు కాగా.. ఒక కేరళలోనే 29 శాతం కేసులు వచ్చాయి. తాజాగా.. ఈ యువకుడి మృతితో నిఫాతో చనిపోయిన వారి సంఖ్య 22కి చేరింది. కాగా.. వ్యాధి బారి నుంచి కాపాడుకునేందుకు ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని వైద్యశాఖ సూచిస్తోంది.

## ఇలాంటి ఫోన్ కాల్ వస్తే అస్సలు టెన్షన్ వద్దు.. ఏం చేయాలంటే?



చేతికి స్మార్టు ఫోన్ వచ్చి.. అందులో యావత్ ప్రపంచం మొత్తం ఇమిడిపోయిన వేళ.. మంచితో పాటు చెడు కూడా అంతే వేగంగా వచ్చి చేరింది. సైబర్ బందిపోట్లు దోచుకోవటమే లక్ష్యంగా ఆన్ లైన్ లో దోచేస్తున్నారు. రోజులు గడిచే కొద్దీ ఈ తీరు అంతకంతకూ ఎక్కువ అవుతోంది. సమయానికి తగ్గట్లు.. ట్రెండింగ్ లో ఉన్న అంశాల్ని పట్టుకొని.. వాటితో అమాయకుల్ని ఆర్థికంగా దివాళ తీయిస్తున్న ఉదంతాలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. తాజాగా అలాంటి ఉదంతాల్లో ఎలా రియాక్టు కావాలన్నది ముఖ్యం. తాజాగా కొత్త ఎత్తుగడకు తెర తీసిన సైబర్ బందిపోట్లు.. సామాన్యుల్ని భయంతో వణికించేలా చేస్తున్నారు. %ూశ్రీంశీ =ముు% - వారి నుంచి చంద్రబాబుకు కొత్త తలపోటు! ఎక్కువమంది చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉండటంతో ఆ అంశాన్ని పట్టుకొని కొత్త తరహాలో బెదిరింపులకు దిగుతున్నారు. ఫోన్‌లో ఏమేం చూస్తున్నారో తమకు తెలుసని.. ఛైల్డ్ పోలిర్నోగ్రఫీ నాన్ బెయిలబుల్ నేరమని.. తమ వద్ద అలాంటి సమాచారం ఉందని.. అశ్లీల వెబ్ సైట్లను పెద్ద ఎత్తున వీక్షిస్తున్నారన్న విషయాన్ని చెప్పేస్తూ.. భయాందోళనలకు గురి చేసి.. ఆ మాయలో డబ్బులు దోచేస్తున్న వైనం ఇప్పుడు ఎక్కువైంది. ఈ సైబర్ బందిపోట్లు తమను తాము ఢిల్లీ.. ముంబయి సైబర్ క్రైం పోలీసులుగా పరిచయం చేసుకుంటున్నారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్.. స్టేట్ సైబర్ సెల్.. ఇంటెలిజెన్స్ బ్యూరో అంటూ కొత్త కొత్త పేర్లను.. గంభీరంగా ఉండే సంస్థలను పోల్చి ఉండేలా పేర్లు చెప్పి భయాందోళనలకు గురి చేస్తారు. చిన్నారుల అశ్లీల వీడియోలు చూస్తున్నారని పేర్కొంటూ అందుకు తీసుకోవాల్సిన చర్యల్ని అదే పనిగా చెబుతారుమీ సిస్టం ఐపీ అడ్రస్ కూడా తమ వద్ద ఉందంటూ మైండ్ గేమ్ ఆడతారు. దీంతో.. ఒక్కసారిగా బిక్కచచ్చిన పోయిన బాధితుడు సైబర్ బందిపోట్లు అడిగినంత డబ్బుల్ని ఇవ్వటం మొదలుపెడతారు. ఇలాంటి ఫోన్ కాల్స్ మీకు వస్తే.. ఎలాంటి ఆందోళనలకు గురి కావొద్దు. మిమ్మల్ని ట్రాప్ చేయటానికే ఇదంతా అన్న విషయాన్ని గుర్తించాల్సి ఉంది. వారెంత బెదిరిస్తున్నా.. భయపెట్టే మాటల్ని చెప్పిన పట్టించుకోవాల్సిన అవసరం లేదు. వారితో ఎక్కువ సేపు మాట్లాడాల్సిన అవసరం లేదు. కాల్ కట్ చేసి.. నెంబరు బ్లాక్ చేయాలి. ఈ క్రమంలో కాల్ కట్ చేస్తే.. పరిణామాలు సీరియస్ గా ఉంటయన్న హెచ్చరిక ధోరణికి తెర తీస్తారు. అయినప్పటికీ ఎలాంటి ఆందోళన అక్కర్లేదు. కాల్ కట్ చేస్తే సరిపోతుంది. మళ్లీ.. మళ్లీ ఫోన్ చేస్తే.. తాను ఫలానా ఫోలీస్ స్టేషన్ ఉన్నామని బాధితుడు చెప్పటం ద్వారా వారిని వదిలించుకునే వీలుంది. అంతేకాదు.. అదే పనిగా ఫోన్ చేసి వేధిస్తున్న వారిపై దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇచ్చే మరింత బాగుంటుందన్నమాట. ఈ విషయాల్ని అస్సలు మర్చిపోవద్దు. చిక్కుల్లో పడొద్దు.

## న్యూయార్క్‌లో స్వామినారాయణ్ ఆలయంపై దాడి



**న్యూయార్క్-నవభూమి:** అమెరికాలో బీఏపీఎస్ స్వామినారాయణ్ ఆలయం(ప్రై దాడి జరిగింది. ఆ దాడిని న్యూయార్క్‌లోని భారతీయ కౌన్సులేట్ ఖండించింది. ఆ హీనమైన చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమెరికా పోలీసుల్ని కోరినట్లు భారతీయ కౌన్సులేట్ పేర్కొన్నది. మెలివిల్లీలో ఉన్న స్వామినారాయన్ ఆలయాన్ని ధ్వంసం చేయడం ఆమోదించదగ్గ చర్య కాదు అని భారత కౌన్సులేట్ ఓ ప్రకటనలో తెలిపింది.భారతీయ ప్రజలతో టచ్‌లో ఉన్నామని కౌన్సులేట్ తెలిపింది. లాంగ్ ఐలాండ్‌లోని సఫోలాక్ కౌంటీలో మెలివిల్లీ ఉన్నది. అయితే ఈ ఊరుకు సమీపంలోనే ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 22వ తేదీన భారతీయ ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. ఆలయంపై జరిగిన దాడి ఘటన పట్ల విచారణ చేపట్టాలని హిందూ అమెరికా ఫౌండేషన్ పేర్కొన్నది. హిందూ ఆలయంపై దాడి చేయడం అంటే పిరికిపంద చర్యే అని హిందూ అమెరికన్ ఫౌండేషన్ ఎడిటర్ సుహాగ్ శుక్లా తెలిపారు.హిందువులు, భారతీయ సంస్థలపై దాడులు చేస్తామని ఇటీవల ఖలిస్తానీ ఉగ్రవాది గురుపర్వత్ సింగ్ పన్నూ హెచ్చరికలు చేస్తూ ఓ వీడియోను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే.


గతంలో భూమి చుట్టూ రింగ్! సౌర వ్యవస్థలో అత్యంత అద్భుతమైన దృశ్యం శనిగ్రహం చుట్టూ కనిపించే రింగులు. బృహస్పతి, ఇంద్ర, వరుణ గ్రహాల చుట్టూ కూడా ఆ రింగులు ఉన్నాయి. అయితే అటువంటి వలయాలు ఒకప్పుడు భూమి చుట్టూ కూడా ఏర్పడి ఉండవచ్చని భావిస్తున్నారు.

## ఉద్యోగులపై వ్యతిరేక ప్రకటనను ఉపసంహరించుకొన్న సెబీ



**న్యూఢిల్లీ-నవభూమి:** బయటి శక్తుల ప్రోద్బలంతోనే నిరసనలు చేస్తున్నారంటూ రెండువారాల క్రితం తమ ఉద్యోగులకు వ్యతిరేకంగా విడుదల చేసిన ప్రకటనను సెబీ సోమవారం ఉపసంహరించుకొంది. ఉద్యోగుల సమస్యలను అంతర్గతంగానే పరిష్కరిస్తామని తెలిపింది. తద్వారా సంస్థ చైర్ పర్సన్ మాధవి బుచ్ తమను వేధిస్తున్నారన్న, సెబీలో పని వాతావరణం అధ్వాన్నంగా ఉందన్న ఉద్యోగుల ఆరోపణలను అంగీకరించినట్లైంది. "సెబీలో పని వాతావరణం అతి దారుణంగా ఉందని అందులో పనిచేసే 500 మంది గ్రేడ్ ఏ ఉద్యోగులు ఆగస్టు 6న ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. సెబీ సమావేశాల్లో అరవడం, తిట్టడం, వేధించడం, అవమానించడం సర్వసాధారాణంగా మారాయి అని ఫిర్యాదులో పేర్కొన్నారు.సెబీలో నాయకత్వ స్థానాల్లో ఉన్నవారిపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు" అని కొన్ని రోజుల క్రితం ఓ మీడియా కథనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో సెబీ సెప్టెంబరు 4న తమ ఉద్యోగులపై పలు ఆరోపణలు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. బయటి వ్యక్తులు తమ ఉద్యోగులను ప్రభావితం చేసి సెబీలో అంతర్గత విభేదాలు సృష్టిస్తున్నారని, సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని అందులో పేర్కొంది. చైర్ పర్సన్ మాధవి రాజీనామా డిమాండ్ కూడా అందులో భాగమేనని ఆరోపించింది.

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు..



**న్యూఢిల్లీ- నవభూమి:**బుల్డోజర్ జస్టిస్ పేరుతో నేర కార్యకలాపాలకు పాల్పడినట్లు అనుమానిస్తున్న వారి ఇళ్లు, నిర్మాణాలను కూల్చివేయడంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పునిచ్చింది. కోర్టు అనుమతి తీసుకున్న తరువాతే కూల్చివేతలు చేపట్టాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కూల్చివేతలపై అక్టోబర్ 1వ తేదీ వరకు స్టే విధించింది. ఇదే సమయంలో అనధికారిక నిర్మాణాలను కూల్చివేయడానికి ఇలాంటి అనుమతులేవీ అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు ఇచ్చింది. అక్టోబర్ 1వ తేదీ వరకు తమ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది.'తదుపరి తేదీ వరకు కోర్టు అనుమతి తీసుకోకుండా కూల్చివేతలు చేపట్టకూడదు. అయితే, ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లు, రైల్వే లైన్‌లు, బహిరంగ ప్రదేశాల్లో అనధికారిక నిర్మాణాలకు ఈ ఆర్డర్ వర్తించదు.' అని కోర్టు స్పష్టం చేసింది.చట్టపరమైన, శిక్షార్హమైన చర్యల్లో నేరారోపణలు ఎదుర్కొంటున్న నిందితుల ఇళ్లను, దుకాణాలను బుల్డోజింగ్ చేయకుండా నిరోధించాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. మునుపటి విచారణలో అత్యున్నత న్యాయస్థానం ఈ బుల్డోజర్ జస్టిస్‌ను తీవ్రంగా తప్పుపట్టింది. దేశ వ్యాప్తంగా కూల్చివేతలపై మార్గదర్శకాలు అవసరం అని పేర్కొంది.సుప్రీంకోర్టు తీర్పును సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కూల్చివేతలు చట్టవిరుద్ధమని.. ఒక సామాజికవర్గాన్నే లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతున్నారనే వాదన పూర్తిగా అవాస్తవం అన్నారు. ఈ వాదనలు కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. ఇప్పటి వరకు కూల్చిన వాటిలో ఏది అసంబద్ధంగా కూల్చివేశారో ఒక ఉదాహరణ ఇవ్వాలని, అసలు కారణాన్ని తాము వెల్లడిస్తామని మెహతా అన్నారు. చట్టవిరుద్ధమైన నిర్మాణాలకు నోటీసులు ఇచ్చిన తరువాతే కూల్చివేతలు జరుగుతున్నాయని సొలిసిటర్ జనరల్ స్పష్టం చేవారు.మరోవైపు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు సీయూ సింగ్, ఎంఆర్ శంషాద్.. ఎస్‌జీ వాదనలను ఖండించారు. అక్రమ కూల్చివేతలు కొనసాగుతున్నాయని, సమస్య తీవ్రంగా ఉందని కోర్టుకు తెలియజేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను అక్టోబర్ 1వ తేదీకి వాయిదా వేసింది.


## గతంలో భూమి చుట్టూ రింగ్! శనిగ్రహానికి ఉన్నట్టు ఉండేదట



**మెల్బోర్న్- నవభూమి:** సౌర వ్యవస్థలో అత్యంత అద్భుతమైన దృశ్యం శనిగ్రహం చుట్టూ కనిపించే రింగులు. బృహస్పతి, ఇంద్ర, వరుణ గ్రహాల చుట్టూ కూడా ఆ రింగులు ఉన్నాయి. అయితే అటువంటి వలయాలు ఒకప్పుడు భూమి చుట్టూ కూడా ఏర్పడి ఉండవచ్చని భావిస్తున్నారు. ఇందుకు తగిన సాక్ష్యాలు లభించినట్టు ఎర్త్ అండ్ ప్లానెటరీ సైన్స్ లెటర్స్‌లో గత వారం ప్రచురితమైన ఒక నివేదిక పేర్కొన్నది. 46.6 కోట్ల సంవత్సరాల క్రితం ఏర్పడిన ఒక రింగు కొన్ని లక్షల సంవత్సరాలపాటు భూమి చుట్టూ ఉండేదని తెలిపింది. 46 కోట్ల సంవత్సరాలకు పూర్వం భారీ సంఖ్యలో ఉల్కలు భూమిని ఢీకొనేవని పేర్కొంది. భౌగోళికంగా కొద్ది కాలంలో ఏర్పడిన అనేక అగ్ని బిలాలను బట్టి ఇది తెలుస్తున్నదని ఆ పత్రం వివరించింది. అదే కాలంలో చైనా, రష్యా, యూరోప్ ప్రాంతాలలోని సున్నపురాయి నిక్షేపాలలో ప్రత్యేకమైన ఉల్క నుంచి పడిన వ్యర్థాలను కనుగొన్నామని పేర్కొంది. ఈ అవక్షేపణ శిలలలోని ఉల్క శకలాలు అంతరిక్షం నుంచి వెలువడే రేడియేషన్‌కు గురయ్యాయని తెలిపింది. భూమి చుట్టూ పలుచోట్ల కుప్పలుగా పడి ఉన్న అవక్షేపన శిలలను బట్టి ఆ సమయంలో భారీ సంఖ్యలో సునామీలు సంభవించినట్టు తెలుస్తున్నదని పేర్కొంది.

చైనాలో 'బెబింకా' బీభత్సం గత 75 ఏండ్లలో ఎన్నడూ లేనంత భీకరమైన తుఫాన్ చైనాను తాకింది. సోమవారం ఉదయం టైఫూన్ 'బెబింకా' చైనా ఆర్థిక రాజధాని షాంఘైలో తీరాన్ని దాటింది. దాదాపు 2.5 కోట్ల జనాభా కలిగిన షాంఘై నగర జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. ఇక్కడి జాతీయ రహదారుల్ని మూసేయించారు.

## జమిలి సాధ్యం కాదు: చిదంబరం



**ఛండీగఢ్-నవభూమి:** జమిలి ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రాజ్యాంగం ప్రకారం జమిలి ఎన్నికలు సాధ్యంకావని తెలిపారు. జమిలి జరగాలంటే కనీసం ఐదు రాజ్యాంగ సవరణలైనా చేయాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒకే దేశం-ఒకే ఎన్నికలు(జమిలి) ఈ టర్మ్‌లోనే నిర్వహించాలని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు భావిస్తున్నదంటూ వస్తున్న వార్తలపై సోమవారం ఆయన స్పందించారు. "జమిలి నిర్వహణకు రాజ్యాంగపరమైన అనేక అడ్డంకులు ఉన్నాయి. ప్రధాని మోదీకి రాజ్యాంగాన్ని సవరించేంత సంఖ్యా బలం పార్లమెంటు ఉభయ సభల్లోనూ లేదు. ఇక, మా విషయానికి(ఇండియా కూటమి) జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం" అని చిదంబరం వ్యాఖ్యానించారు. అక్టోబరు 5న జరగనున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎందుకు ప్రకటించలేదన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఎన్నికలకు ముందే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించే సంప్రదాయం కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.

### కర్ణాటకలో మసీదుపై రాళ్లదాడి.. ఆరుగురి అరెస్టు

**బెంగళూరు-నవభూమి:**దక్షిణకన్నడ జిల్లా కేంద్రం మంగళూరు తాలూకా కాటిపళ్లపేటలో ఆదివారం రాత్రి మసీదుపై రాళ్లు రువ్విన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. మండ్య జిల్లా నాగమంగలలో గణేశ్ నిమజ్జనం సందర్భంగా గొడవలు తలెత్తి దుకాణాలకు నిప్పు, ద్విచక్రవాహనాలను ధ్వంసం చేసిన వైనం తెలిసిందే. ఈ నేపథ్యంలో హిందువులపై దాడి జరిగిందని ఆరోపిస్తూ దక్షిణ కన్నడ జిల్లా బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ ముఖ్యులు సోమవారం 'చలో బీసీ రోడ్డు' ఆందోళనకు పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి సుమారు 10.30గంటల సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు మసీదుపై రాళ్లు రువ్వారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో సోమవారం మంగళూరు వ్యాప్తంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ముంబయిలో గణేశ నిమజ్జనం



**ముంబయి-నవభూమి:** దేశవ్యాప్తంగా గణపతి నిమజ్జనం జరుగుతుంది. గణేశ్ నిమజ్జనం నేటితో అంటే మంగళవారంతో ముగియనుంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వీధులన్నీ భారీ గణనాథులతో ఊరేగింపుగా బయలుదేరాయి. దీంతో లక్షలాది మంది ప్రజలు రహదారులపైకి వచ్చారు. నగరంలోని పలు ప్రాంతాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. ముంబయి మహానగరంలో ట్రాఫిక్‌ను వివిధ ప్రాంతాల వైపు పోలీసులు మళ్లిస్తున్నారు. ఉత్తర, దక్షిణ ముంబయిని అనుసంధానించే సముద్ర తీర ప్రాంతం రహదారిని పూర్తిగా మూసివేశారు. ఈ రహదారిని బుధవారం తెరుస్తామని పోలీసులు వెల్లడించారు. నిమజ్జనానికి వాహనాల్లో కాకుండా.. లోకల్ ట్రైయిన్లలో ప్రయాణించాలని ముంబయి నగర వాసులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

**బాలాపూర్ లడ్డూ చరిత్ర ఇదే..**

మరోవైపు వినాయక నిమజ్జనం వేళ... నగరంలోని 13 రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వద్ద పోలీసులు ఆంక్షలు విధించారు. గట్కోపర్, కర్రీ రోడ్, బైకుల్లా, మెరైన్ లైన్స్, దాదర్ తికల్, తదితర ప్రాంతంల్లోని రహదారులపై పోలీసులు పహారా కాస్తున్నారు. ఈ ప్రాంతాల్లో డ్యాన్సులు చేయవద్దని.. అలాగే డీజేలు ఏర్పాటు చేయవద్దని ప్రజలకు పోలీసులు ఈ సందర్భంగా సూచించారు.

ముంబయిలోని పలు ప్రాంతాల్లో గణేశ్ నిమజ్జనం జరుగుతుంది. మరి ముఖ్యంగా గిర్గావ్ చౌపట్టి, జుహు బీచ్‌ల వద్దకు నిమజ్జనం కోసం ఇప్పటికే భారీ గణేశ్ విగ్రహాలు చేరుకున్నాయి. ఈ రెండు ప్రాంతాలతోపాటు గణేశ్ నిమజ్జనం జరిగే ఇతర ప్రాంతాల్లో సైతం లక్షలాది మంది ప్రజలు తరలి వచ్చారు.

## చైనాలో 'బెబింకా' బీభత్సం



**బీజింగ్- నవభూమి:** గత 75 ఏండ్లలో ఎన్నడూ లేనంత భీకరమైన తుఫాన్ చైనాను తాకింది. సోమవారం ఉదయం టైఫూన్ 'బెబింకా' చైనా ఆర్థిక రాజధాని షాంఘైలో తీరాన్ని దాటింది. దాదాపు 2.5 కోట్ల జనాభా కలిగిన షాంఘై నగర జనజీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. ఇక్కడి జాతీయ రహదారుల్ని మూసేయించారు. షాంఘైలో రెండు విమానాశ్రాయాల నుంచి రాకపోకలు సాగించాల్సిన విమానాలన్నీ రద్దయ్యాయి. విమాన ప్రయాణికులకు తాత్కాలిక బస ఏర్పాటుచేసినట్టు అధికారులు ప్రకటించారు. ఆది, సోమ రెండు రోజులపాటు షాంఘై రైల్వే స్టేషన్ ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసింది. తూర్పు చైనాలోని అహూయి ప్రావిన్స్‌కు లెవల్-4 స్థాయి, షాంఘై, ఝిజియాంగ్ నగరాలకు లెవల్-3 ప్రమాద హెచ్చరికలు జారీచేసినట్టు 'జిన్హువా' న్యూస్ ఏజెన్సీ తెలిపింది. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో 4,14,000 మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# మణికంఠ హగ్ నచ్చలేదన్న యష్మి..



బుల్లితెర రియాలిటీ షో బిగ్‌బాస్ తెలుగు 8వ సీజన్ మూడో వారం చేరుకుంది. ఇప్పటికే బేబక్కతో పాటు శేఖర్ భాషా హౌస్ నుంచి ఎలిమినేషన్ అవ్వగా ఈ వారం ఎవరు ఎలిమినేట్ అవుతారని ప్రేక్షకులతో పాటు బిగ్ బాస్ అభిమానులు ఎదురుచూస్తున్నారు. అయితే నేడు బిగ్ బాస్‌లో జరిగే ఎపిసోడ్‌కు సంబంధించి ప్రోమోను విడుదల చేశారు నిర్వహాకులు. ఈ ప్రోమోలో మణికంఠ, యష్మిల మధ్య భారీ ఫైట్ నడిచినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా మణికంఠ యష్మి వద్దకు వెళ్లి సారీ చెప్పే విధంగా మాట్లాడుతూ.. నామినేషన్ అయ్యే వరకు ఏం ఆలోచించకు ప్లీజ్ అంటూ హగ్ చేసుకుంటాడు. అయితే మణికంఠ హగ్‌ను యష్మి రిజెక్ట్ చేస్తుంది. వదిలేయ్ అంటూ కాస్త గట్టిగానే చెబుతుంది. అంతేగాకుండా తాను వెళ్లిపోయాక ఎమోషనల్ అయ్యి కన్నీళ్లు పెట్టుకుంటుంది. అనంతరం పృథ్వీ వద్దకు వెళ్లి మణికంఠ ఇచ్చిన హగ్ గురించి చెబుతూ.. నాకు వీడితో రోజు మెంటల్ టార్చర్ అవుతుంది. వచ్చి హగ్ చేసుకుంటాడు. అతని హగ్ కంఫర్టబుల్‌గా లేదు. అది చెప్పిన అర్థం చేసుకోవట్లేదు. నేను ఉన్నంత వరకు వాడిని (మణికంఠ) నామినేట్ చేస్తూనే ఉంటాను అంటూ యష్మి చెప్పుకొచ్చింది.



# రెమ్యునరేషన్ అమాంతం పెంచేసిన తృప్తి డిమ్రి..!



చాలా రోజులుగా సోషల్ మీడియాను షేక్ చేస్తున్న భామల్లో టాప్‌లో ఉంటుంది తృప్తి డిమ్రి . యానిమల్ సినిమాలో అందాలు ఆరబోసి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ బ్యూటీ అతి తక్కువ కాలంలోనే బాలీవుడ్‌లో వన్ ఆఫ్ ది బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. మరోవైపు బ్యాడ్ న్యూజ్ కూడా మంచి వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు బీటౌన్ దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదిలా ఉంటే ఈ భామ తన రెమ్యునరేషన్‌ను భారీగా పెంచేసిందన్న వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం తృప్తి డిమ్రి రూ.6 కోట్ల నుంచి 10 కోట్లకు పెంచేసిందని ఇన్‌సైడ్ టాక్. కాగా తృప్తి డిమ్రి సక్సెస్ వేవ్‌లో దూసుకెళ్తుండటంతో రెమ్యునరేషన్‌ను అమాంతం పెంచేసిందన్న వార్త నెట్టింట వైరల్ అవుతోంది. తృప్తి డిమ్రి ఖాతాలో భూల్ భులయ్యా 3, ధడక్ 2, %Vicky Vidya Ka Woh Wala Video% సినిమాలున్నాయి. వీటితోపాటు పలు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.



తృప్తి డిమ్రి

# ‘పుష్ప-2’ను కొట్టిన ‘దేవర-1’



ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ చిత్రాల్లో ‘దేవర-పార్ట్ 1’ ఒకటి. ఈ సినిమా మొదలైన దగ్గర్నుంచి అంచనాలు మామూలుగా లేవు. అంతకంతకూ ఆ అంచనాలు పెరుగుతూ వెళ్లాయి. ఐతే ఈ మధ్యే ఈ మూవీ ట్రైలర్ లాంచ్ చేయగా.. అది కొంచెం హైప్‌ను తగ్గించినట్లు అనిపించింది. ‘ఆచార్య’ సినిమాతో పోలికలు కనిపించడంతో పాటు ట్రైలర్లో హై మూమెంట్స్, కొత్తదనం కనిపించకపోవడంతో ప్రేక్షకులు ఒకింత నిరాశ చెందారు. ఐతే రెండు మూడు రోజులు సోషల్ మీడియాలో దీనికి సంబంధించిన నెగెటివిటీ కనిపించింది కానీ.. తర్వాత అంతా మామూలైపోయినట్లే కనిపిస్తోంది. ఇంకో పది రోజుల్లో సినిమా రిలీజ్ కానున్న నేపథ్యంలో తారక్ ఫ్యాన్స్ ఈ సినిమా ఫీవర్‌తో ఊగిపోతున్నారు. సామాన్య ప్రేక్షకుల్లోనూ సినిమా పట్ల అమితాసక్తి కనిపిస్తోంది. ఈ క్రమంలోనే ‘బుక్ మై షో’లోనూ ‘దేవర’ ఓ రికార్డును అందుకుంది. %బూశ్రీంశీ =ఝుం% - బిగ్ బాస్ లో ఇదో చరిత్ర...అతడికి 350 కోట్లా? ఈ ఏడాది బుక్ మై షోలో అత్యధిక ఇంట్రెస్ట్స్ తెచ్చుకున్న సినిమాగా ‘దేవర’ రికార్డ్ నెలకొల్పింది. బీఎంఎస్‌లో ఏకంగా 3.44 లక్షల మంది లైక్ కొట్టి, ఈ సినిమా పట్ల ఆసక్తిని ప్రదర్శించారు. ఇప్పటిదాకా ‘పుష్ప-2’ ఈ ఏడాది అత్యధిక ఇంట్రెస్ట్స్ తెచ్చుకున్నే సినిమాగా కొనసాగుతూ వచ్చింది. దాని ఇంట్రెస్ట్స్ 3.34 లక్షల మేర ఉన్నాయి. ఈ మధ్య ‘పుష్ప-2’ టీం కూడా ఈ విషయాన్ని ఘనంగా ప్రకటించుకుంది. కానీ ఆ సినిమా విడుదలకు ఇంకా టైం ఉంది. ‘దేవర’ రిలీజ్ దగ్గర పడడంతో దానికి ఇంట్రెస్ట్స్ పెరిగిపోయి రికార్డును సొంతం చేసుకుంది. రిలీజ్ టైంకి దీని లెక్క ఎంత ఉంటుందో కానీ.. ‘పుష్ప-2’ విడుదల సమయానికి ‘పుష్ప-2’ మళ్లీ రికార్డును సొంతం చేసుకునే అవకాశాలున్నాయి. ఆ సంగతలా ఉంచితే ‘దేవర’కు ఏపీ, తెలంగాణల్లో మిడ్ నైట్ షోలు పడబోతున్నాయి. తెలంగాణలో ఆల్రెడీ పర్మిషన్లు వచ్చేశాయి. ఏపీ సంగతి చూడాలి. అక్కడా ఆ షోలు ఖరారైతే యుఎస్ ప్రిమియర్స్‌తో పాటుగా ఇక్కడా ఒకేసారి షోలు మొదలవుతాయన్నమాట.

# త్రివిక్రమ్ శ్రీనివాస్‌పై కంప్లయింట్ ఇచ్చిన పట్టించుకోలేదు : పూనం కౌర్



టాలీవుడ్ స్టార్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ పై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది సినీ నటి పూనం కౌర్. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా త్రివిక్రమ్‌పై పలుసార్లు సంచలన వ్యాఖ్యలు చేసిన పూనం కౌర్ మరోసారి విరుచుకుపడింది. టాలీవుడ్‌లో ప్రస్తుతం జానీ మాస్టర్ లైంగిక వేధింపుల ఆరోపణలు హాట్ టాపిక్ అవుతున్న నేపథ్యంలో జానీని మాస్టర్ అని పిలవకండి అలా పిలవాలంటే కనీసం గౌరవం ఉండాలి అంటూ చెప్పుకోచ్చింది. ఈ క్రమంలోనే తాను త్రివిక్రమ్ శ్రీనివాస్‌పై ఇచ్చిన కంప్లయిట్‌ను తీసుకున్నారా అంటూ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌ను ప్రశ్నించింది. నాలాంటి వాళ్లకి పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్ లేకపోవచ్చు. అందుకే నన్ను సైలెంట్ గా పక్కనబెట్టేశారు. నేను అప్పుడు మా అసోసియేషన్‌లో ఉన్న పెద్దవాళ్లకి కంప్లయింట్ చేశాను. ఇప్పుడైన ఇండస్ట్రీ పెద్దలు ఈ విషయంపై త్రివిక్రమ్‌ను ప్రశ్నించాలని కోరుతున్నాను అంటూ పూనం రాసుకోచ్చింది. అంతకుముందు కూడా త్రివిక్రమ్‌పై సంచలన వ్యాఖ్యలు చేసింది ఈ భామ. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. మగవారి ఇగో కోసం ఆయన సపోర్ట్ చేస్తారని కూడా తెలుసు. నీవు నీ అనుభవంతో మాట్లాడుతుంటే.. నేను నా అనుభవంతో మాట్లాడుతున్నాను. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. ఒకసారి త్రివిక్రమ్ దగ్గరకు వెళ్లి తనకు ఆయన ఏం చేశాడో, వేరే వాళ్ల చేత ఏం చేయించాడో ఆయన్నే అడగండని మరోసారి ఫైర్ అయింది.

# అధిక్ రవిచంద్రన్‌కు విషెస్.. అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ రిలీజ్ టైం ఫిక్స్..!




కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీ ఒకటి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ మూవీని టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. తాజాగా అధిక్ రవిచంద్రన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సినిమా ఎప్పుడు విడుదల కానుందో క్లారిటీ ఇచ్చారు మేకర్స్. వచ్చే ఏడాది (2025) సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. అజిత్ కుమార్ టీం వినోదం వేరే లెవల్‌లో ఉండబోతున్నట్టు మేకర్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమా యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుందని హింట్ ఇవ్వగా.. మరోవైపు అజిత్ కుమార్ ఖైదీ గెటప్‌లో స్టైలిష్‌గా చీర్ అప్ మూడ్‌లో బ్యాక్‌డ్రాప్‌లో గన్స్ రౌండప్ చేసిన సెకండ్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. అజిత్ మరోవైపు మగిజ్ తిరుమేని డైరెక్షన్‌లో విదాముయార్చి సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ఏడాది డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయనున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంజయ్ దత్, అర్జున్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# జానీ మాస్టర్ లైంగిక వేధింపుల కేసు.. బాధితురాలికి అండగా నిలిచిన అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి పెద్దమనసును చాటుకున్నాడు. లైంగిక వేధింపులకు గురైన మహిళకు తానున్నాను అంటూ అండగా నిలిచాడు. టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ తనను లైంగికంగా వేధించాడంటూ ఒక మహిళ కొరియోగ్రాఫర్ హైదరాబాద్ నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంలో బాధితురాలికి అండగా నిలిచాడు అల్లు అర్జున్. తనకు ఆర్థిక సహాయం కింద ఫ్యూచర్‌లో గీత ఆర్ట్స్ బ్యానర్‌లో వచ్చే అన్ని ప్రాజెక్ట్‌లకు ఆమెను కొరియోగ్రాఫర్‌గా ఎంచుకున్నట్లు నిర్వహాకులు ప్రకటించారు. అంతేగాకుండా.. లైంగిక ఆరోపణలు ఎదుర్కోంటున్న జానీ మాస్టర్‌పై వెంటనే విచారణ వేగం శిక్ష పడేలా చేయాలని అల్లు అర్జున్ ఆఫీస్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. టాలీవుడ్ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తనను లైంగికంగా వేధించాడంటూ ఒక మహిళ కొరియోగ్రాఫర్ హైదరాబాద్ నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు జానీ మాస్టర్‌పై ఐపీసీ సెక్షన్ 376, 506, 323(2) కింద కేసులు నమోదు చేశారు. ఇక జానీ మాస్టర్ లాంటి వాళ్లని కఠినంగా శిక్షించాలని సోషల్ మీడియాలో నెటిజన్లు కోరుతున్నారు.

# 9 వికెట్లు తీసిన అర్జున్ టెండూల్కర్



**పనాజీ-నవభూమి:** మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్. ప్రస్తుతం గోవా జట్టు తరపున తన ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడుతున్నాడు. తాజాగా జరిగిన కే తిమ్మప్పయ్య మెమోరియల్ టోర్నమెంట్ మ్యాచ్‌లో అతను కీలక రోల్ ప్లే చేశాడు. కర్నాటకతో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 9 వికెట్లు తీసుకున్నాడు. ఆ మ్యాచ్‌లో గోవా జట్టు ఇన్నింగ్స్ 189 రన్స్ తేడాతో కర్నాటకపై విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో అర్జున్ 13 ఓవర్లలో 41 రన్స్ ఇచ్చి అయిదు వికెట్లు తీసుకున్నాడు. కర్నాటక జట్టు 36.5 ఓవర్లలో కేవలం 103 రన్స్ చేసి ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది. ఆ తర్వాత గోవా భారీ స్కోర్ చేసింది. గోవా జట్టు 413 రన్స్ చేసింది. అభినవ్ తేజ్రానా 109, మంథన్ కుటాకర్ 69 రన్స్ చేశారు. 310 రన్స్ వెనుకబడి ఉన్న కర్నాటక జట్టు.. రెండో ఇన్నింగ్స్‌లో 30.4 ఓవర్లలో 121 రన్స్ చేసి ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో అర్జున్ టెండూల్కర్ 13.3 ఓవర్లలో 46 రన్స్ చేసి 4 వికెట్లు తీసుకున్నాడు.

# టీ20 ఏమీ చిన్న ఫార్మాట్ కాదు.. ఈసారి ఒత్తిడిని జయిస్తాం



**న్యూఢిల్లీ-నవభూమి:** అంతర్జాతీయంగా అన్ని ఫార్మాట్లలో అదరగొడుతున్న భారత మహిళల జట్టు టీ20 వరల్డ్ కప్ కలను నిజం చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. మెగా టోర్నీ కోసం బెంగళూరులో టీమిండియా 10 రోజుల క్యాంప్‌లో కఠోర సాధన చేస్తోంది. ఈమధ్యే ఆసియా కప్‌లో ట్రోఫీ చేజార్చుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్‌సేన పొట్టి ప్రపంచకప్ ముందు మానసిక సన్నద్ధతపై దృష్టి పెట్టింది. ఇదే విషయాన్ని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మీడియా సమావేశంలో వెల్లడించింది. అందరూ టీ20 ఫార్మాట్ అనగానే.. చాలా చిన్నది అనుకుంటారు. కానీ, ఒక రోజులో మేము 40 ఓవర్లు ఆడుతాం. ఈ ఫార్మాట్‌లో ఆఖరి 4-5 ఓవర్లు చాలా కీలకం. ఈ ఓవర్లలో మానసికంగా ధ్రుఢంగా ఉన్న జట్టునే విజయం వరిస్తుంది. గత కొన్ని ఏండ్లుగా మేము మానసికంగా బలంగా ఉండడంపై సాధన చేస్తాం. ఇంతకుముందులా ఒత్తిడికి తలొగ్గము అని హర్మన్‌ప్రీత్ తెలిపింది. టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా టైటిల్ కోసం నిరీక్షిస్తూనే ఉంది. 2020లో ఫైనల్ చేరినా ఒత్తిడికి లోనై ఆస్ట్రేలియా చేతిలో 85 పరుగుల తేడాతో ఓడి విశ్వ విజేత అయ్యే అవకాశం చేజార్చుకుంది.

నవక్రీడ

# గ్లాస్గోలో కామన్వెల్త్ గేమ్స్?

commonwealth sport

**లండన్-నవభూమి:** 2026లో జరుగనున్న కామన్వెల్త్ క్రీడలకు స్కాట్లాండ్ రాజధాని గ్లాస్గో ఆతిథ్యమివ్వనున్నట్టు సమాచారం. వాస్తవానికి వచ్చే ఎడిషన్ గేమ్స్‌కు విక్టోరియా(ఆస్ట్రేలియా) ఆతిథ్యమివ్వాల్సి ఉండగా వ్యయభారం కారణంగా ఆ నగరం తాము రేసు నుంచి వైదొలుగుతున్నామని గతేడాదే ప్రకటించింది. గ్లాస్గో ఇదివరకే 2014 లో ఈ క్రీడలను నిర్వహించింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**